www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
సోమవారం 27 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 239 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## పద్మ అవార్డుల్లో తెలంగాణ కు అన్యాయం జరిగింది

సీఎం కు లేఖ రాయాలని నిర్ణయించిన సీఎం రేవంత్ రెడ్డి



మిగతా10లో.

## రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన సీఎం



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 26:** ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని అందుకు మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన "గణతంత్ర దినోత్సవం" సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'గణతంత్ర దినోత్సవ' శుభదినం సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలు, దేశాన్ని సమున్నత స్థాయిలో నిలిపిన మహనీయులు అందరినీ స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు,

**ప్రజల ఆశీర్వాదం తో రాష్ట్రంలో ప్రజా పాలన : మంత్రి పొన్నం ప్రభాకర్**



డా.బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం

మిగతా10లో.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### - రేవంత్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ , జనవరి 26:**

ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు నూతన సంక్షేమ కార్యక్రమాలను కొడంగల్ శాసనసభ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్రానికి అంకితం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంక్షేమ పథకాలను పలువురు ఎంపికైన లబ్దిదారులకు పత్రాలను అందించడం ద్వారా ముఖ్యమంత్రి ఈ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు

మిగతా10లో.

## బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**వెలుతురు, హైదరాబాద్ , జనవరి 26:** బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా.ఎలా ఇవ్వరో మేము చూస్తామనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,ఇందిరమ్మ పై అవహేళన గా మాట్లాడితే ఊరుకునేది లేదని మంత్రి పొన్నం హెచ్చరించారు, ఇందిరమ్మ ను వాజ్ పాయ్ కాళీమాత తో పొల్చారన్నారు, 10 నెలల కాలంలో జీఎస్టీ రూపం లో 37 వేల కోట్ల రూపాయలు కేంద్రం వసూలు చేసింది.మరి కేంద్రం తెలంగాణ కు ఇచ్చింది ఎంత అని ప్రశ్నించారు,దీన్ దయాల్ అంత్యోదయ , దీన్ దయాల్ గృహ

మిగతా10లో.

## అర్హులకే ప్రభుత్వ పథకాలు

### - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- **ఒక్క అనర్హుడికి ప్రభుత్వ పథకాలు అందినా మధ్యలోనే ఆపేస్తాం**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 26:** వరంగల్ జిల్లాలోని హసన్ పర్తి మండలం పెంబర్తిలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను లాంఛనంగా ఆదివారం నాడు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజాపాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రభుత్వ పథకాల పంపిణీ సభలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,



సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం దేశవ్యాప్తంగా ప్రజలు నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోనికి అడుగు పెట్టిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన

మిగతా11లో.

## నీచ రాజకీయాలు చేస్తే ప్రజలు రాళ్లతో కొడతారు

- **తంబాకుమానినా.. నోట్లో ఆ గబ్బు పోలేదు**
- **ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తంబాకు నాలుకను బయటికి లాగి కోస్తాం**
- **ఇందిరా గాంధీ అంటే ఒక బ్రాండ్**
- **ప్రతి పేద, దళిత, గిరిజన, కార్మిక, కర్షకుల గుండెల్లో ఆమెది చెరగని ముద్ర**
- **పేదలకు ఇచ్చే ఇళ్లకు ఉక్కు మహిళ పేరు పెడితే నిధులు ఇవ్వం అంటావా..?**
- **నీ ఇంటి నుంచి, మోడీ ఇంటి నుంచి ఏమైనా డబ్బులు ఇస్తున్నారా..?**
- **మతిస్థిమితం లేకుండా ఇష్టానుసారం మాట్లాడితే ఖబడ్దార్**
- **బండి సంజయ్ పై ఇందిరా శోభన్ ఫైర్**

**హైదరాబాద్, వెలుతురు జనవరి 26:** తెలంగాణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కట్టించే ఇళ్లకు ఇందిరా గాంధీ పేరు పెడితే నిధులు ఇవ్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పడం పై కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ తీవ్రంగా మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణానికి డబ్బులు మీ జేబు నుంచి లేదా మీ మోడీ చేబు నుంచి ఏమైనా ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. బాధ్యతగల కేంద్ర సహాయ శాఖ మంత్రిగా ఉన్న సంజయ్ సోయి లేకుండా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఇందిరా గాంధీ అంటే ఈ దేశంలో పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజన, కార్మిక, కర్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఉక్కు మహిళ అన్నారు. ఈరోజు దేశంలో అనుభవిస్తున్న ప్రతి పథకంలో ఆమె ఆలోచన, ముద్ర ఉందన్నారు. గరీబి హటావో అనే నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి ఇందిరా అన్నారు. అలాగే పేద ప్రజలకు ఉండడానికి ఇల్లు, పని చేసుకోవడానికి భూమి ఇచ్చిన ఘనత



ఆమెకే దక్కుతుందన్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ ఆమె సాహసోపేతమైన నిర్ణయాలకు నిదర్శనం అన్నారు. దేశాభివృద్ధి కోసం, పేదల జీవితాల్లో మార్పు కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి ఇందిరా గాంధీ అన్నారు. అలాంటి వ్యక్తి పేరు ఇళ్లకు పెడితే నిధులు ఇవ్వమని బెదిరిస్తారా..? అని ప్రశ్నించారు. యూపీఏ 2 హయాంలో జమ్మూ అండ్ కాశ్మీర్ లో జనామీ నస్సి టన్నెల్ పనులు ప్రారంభించామని, అయితే మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీ పార్టీ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ పేరు పెట్టారని, అలాగే లాతూర్ టన్నెల్ కు కూడా అటల్ బీహారి వాజ్ పేయి పేరు పెట్టారని, తమ ప్రభుత్వం ప్రారంభించిన పనులకు మీ పార్టీ నాయకుల పేర్లు ఎలా పెడతారు అని నిలదీశారు. అలాగే రాజీవ్ గాంధీ గ్రామ యోజన పథకం పేరు తీసేసి దీని దయాల్ గ్రామీణ యోజన పథకంగా, ఇందిరా గాంధీ పెన్షన్ పథకానికి అటల్ పించన్ యోజన పథకంగా పేరు మార్చాలని, ఏ అధికారంతో పేరు మార్చాలని ఆమె ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బతికి ఉండగానే అహ్మదాబాద్ లో ఉన్న స్టేడియానికి నరేంద్ర మోడీ స్టేడియం అని పేరు పెట్టడానికి మీకు సిగ్గు లేదా..? అని మండిపడ్డారు.

మిగతా11లో.

## పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్షం చేసిందెవరు.. రేవంత్ కు హరీశ్ రావు సవాల్

**వెలుతురు, హైదరాబాద్ , జనవరి 26:**



సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. "మహబూబ్ నగర్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇది నిజమో.. కాదో తెలుసుకొనేందుకు తడి బట్టలతో పాలమూరు కురుమూర్తి స్వామి గుడికి పోదాం వస్తావా? అని ఛాలెంజ్ చేశారు. ఎవరు పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారో

మిగతా9లో..

## ఫేక్ న్యూస్ పై రెస్పాండ్ కావద్దు.. జనసేనాని కీలక సందేశం

- **కార్యకర్తలు అనవసర వివాదాలకు దిగవద్దు**
- **కూటమి ఆశయాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.**
- **నేను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు**

మిగతా11లో.

**వెలుతురు, విజయవాడ , జనవరి 26:**

జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనసైనికులు, కూటమి నేతలకు కీలక సందేశం అందించారు. 'ప్రియమైన సైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం' అంటూ బహిరంగ లేఖ రాశారు.

"2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన–టీడీపీ–బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి సాధించిన అద్వితీయ ఘనవిజయం చారిత్రాత్మకం. గత ఐదేళ్లుగా వైసీపీ సాగించిన నిరంకుశ



https://epaper.velthuru.com
సోమవారం 27 జనవరి 2025
జనరల్ వార్తలు
వెలుతురు


## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బాలానగర్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. బాలానగర్, ఫిరోజ్ గూడా ప్రాంతాల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి ఆగస్టు 15న వచ్చిన స్వాతంత్రం అందరినీ నిరాశపరి చిందన్నారు. పేరుకే స్వాతంత్రం వచ్చింది కానీ స్వతంత్ర ఫలాలు పూర్తి స్థాయిలో అందలేదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే ఆనాడు పీడిత వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతున్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ భారత దేశానికి దిశానిర్దేశం చేసే విధంగా రాజ్యాంగాన్ని రాసి రాజ్యాంగాన్ని సమర్పించి అమలు జరిగిన రోజు జనవరి 26న అని, ఈ రోజే భారత దేశానికి నిజమైన స్వేచా స్వాతంత్రాలు లభించాయని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మహనీయుడు డా. బి.ఆర్.అంబేద్కర్ ను తప్పకుండా స్మరించుకోవాలని, ఆయన చిత్రపటాన్ని తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, దళిత నేత బండిగ బాలనరసింహ, ఆకుల నరేందర్, గజానంద్ శేఖర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శిరీష సత్తూర్..

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ జయా నగర్ కాలనీలోని తన కార్యాలయం వద్ద 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్తూర్ నవీన్ కుమార్, యాదగిరి గౌడ్, విష్ణుమూర్తి, రాయుడు , రమేష్, అరుణ్, మధు, అమర్, యశ్వంత్, ఎల్లాజీ, కిషోర్, సంధ్య, ప్రసూన, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పిసిసి కార్యదర్శి కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ..




**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**

గణతంత్ర దినోత్సవంలో భాగంగా అల్లాపూర్ కె యస్ నగర్ లో యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కరీం, హైదర్ నగర్ హైటెన్షన్ లేన్ రోడ్ లోని మన్నే బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు పిసిసి కార్యదర్శి, పిసిసి కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోసిన్, ముక్తార్,పి అర్ నాయుడు, ఇర్ఫాన్, ఫిరదౌసి,అరిఫ్ శేషయ్య, అరుణ్, కృష్ణంరాజు, మోటర్ బైక్స్ సర్వీసింగ్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు, కృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



గణతంత్ర దినోత్సవ వేడుకలను దీనబంధు కాలనీలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ కాలనీవాసులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ కుల మతాలు, ప్రాంతాలనే వివక్ష లేకుండా అందరూ ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశ రాజ్యాంగాన్ని రచించిన మహానేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలయ్యే విధంగా ప్రతిపౌరుడు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, ఎల్లం నాయుడు, కోశాధికారి ఆవుల రాజు, మోహన్ రావు, వెంకటేశ్వరశెట్టి, సత్యనారాయణరెడ్డి, శ్రావణ్, వెంకటేష్, శివ, హుస్సేన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరికేపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 2వ, ఫేస్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం, మహంకాళి నగర్ చౌరస్తా, విజయ నగర్ కాలనీ లలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ప్రగతిశీల ఆలోచనతో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...

- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**




గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ప్రగతిశీల ఆలోచనతో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదేనని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈరోజు మనందరికీ పండుగ రోజు అని అన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్రం, సౌభ్రతృత్వంతో పాటు అందరికీ న్యాయం మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని, మహోన్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన నిత్య స్మరణీయడన్నారు. భారత రాజ్యాంగం బలమైన దృఢమైన ప్రగతిశీల దేశ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు అతడి బృందం రాజ్యాంగ రూపకల్పనకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిర్మాతను, స్వాంతంత్ర, సమరయోధులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే మనము స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని తెలిపారు. యువత సరైన మార్గంలో వెళ్తే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్ల పాలనలో కేంద్ర పాలకులు దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువలు ధ్వంసం చేసేలా వ్యవహరిస్తున్నారు. అదే విదంగా అవినీతి, నిరుద్యోగాలు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగం, కార్మికవర్గ హక్కులపై లాఠీలను, తూటాలను ఉపయోగిస్తోందన్నారు. సంస్కరణల పేరుతో ప్రజా వ్యతిరేక చట్టాలను చేసిందని పెట్టుబడి దారులకు మేలు చేసే చర్యలు కొనసాగిస్తున్నదని పేర్కొన్నారు. దీంతో ప్రజల జీవనం దుర్భరంగా తయారయిందని మణిపూర్ లో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను జాతి, మత, కుల ప్రాతిపదికన చీల్చి మారణ హోమాన్ని సృష్టిస్తున్నదని అన్నారు. పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలతో ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుంది అన్నారు. 2014 లో మోదీ ప్రధాని కావడానికి ముందు డాలర్ రేట్ రూపాయి మారకం విలువ సుమారు 59 రూపాలుగా ఉందని నేడు డాలర్ తో రూపాయి మరీ బక్క చిక్కి దాదాపు 86 రూపాయిలు పైగా పడిపోయిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపోయే ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అప్రజాస్వామిక పాలన చేశారని తెలిపారు. ప్రజా పరిపాలనలో నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించడం ద్వారా మరో అడుగు ముందుకు వేసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని వర్గాల ప్రజల ప్రగతి, సంక్షేమానికి తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో సంక్షేమ ప్రగతి దిశగా పయనిస్తుందన్నారు. అణగారిన వర్గాల్లో ఆనందాన్ని నింపడమే లక్ష్యంగా అభివృద్ధి ఫలాలను చేరవేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అలాంటి మహనీయులు త్యాగాని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మధు గౌడ్, టోచర్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, జమీల్, సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, రంగారావు, ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్, యూత్ నాయకులు సలీమ్, కలికోట శంకర్, కలికోట బాలరాజు, విట్టల్ రెడ్డి, కనకయ్య, యుగంధర్ రెడ్డి, సుంకన్న, ప్రకాష్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, మాదిరి శ్రీను, బందీగా బాలనరసింహ, హుస్సేన్, రుక్కుద్దీన్, నరేష్, అశోక్, బాల, రాధా, ఆకుల నరేందర్, సందీప్, అనిల్ యాదవ్, పవన్, జిబిన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మాధవరం నగర్ కాలనీ, వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్, పలు కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక వెల్ఫేర్ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్రం సాధించుకున్నామని అలాగే మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం రోజు దేశమంతా ముప్వన్నెల పతాకం తో రెపరెపలాడించి రాజ్యాంగం రూపొందించిన అంబేద్కర్ వంటి మహానుభావులు కృషిని భావితరాలకు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి

- **పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షులు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26 న ప్రతి ఏటా నిర్వహించే గణతంత్ర దినోత్సవం లో భాగంగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని బస్తి లోని 1వ రోడ్ లో స్థానిక నేతలు, బస్తి వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తీసుకువచ్చిన మహానుభావులు, రాజ్యాంగాన్ని రచించి అమలుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తులను స్మరించుకుంటూ వారు వేసిన మార్గంలో నడుస్తూ దేశాన్ని రక్షించడంతో పాటుగా మరింత అభివృద్ధికి పాటుపడలన్నారు. అనంతరం పలువురు పాఠశాల విద్యార్థులు చేపట్టిన వివిధ విన్యాసాలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు కె.వి.రాజు, అనంత రాములు, అడెపు ప్రభాకర్, మరేళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి హనుమంత రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రయ్య ,పాండు గౌడ్, వనం ఆంజనేయులు, రాజీ రెడ్డి, జగన్ చంద్రారెడ్డి, సులోచన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి బిజెపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**



76'వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కూకట్ పల్లీ బిజెపి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లీ మాజీ మున్సిపల్ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు హాజరై భారతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు , విద్యార్థులు అందరూ కూడ త్రివర్ణ పతాకానికి వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సిహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని గణతంత్ర దేశంగా స్వయం పరిపాలనతో 76 సంవత్సరాలుగా విజయవంతంగా అభివృద్ధి పథంలో నడుస్తూ, ప్రపంచ అగ్రదేశాల సరసన చేరి భారతదేశ ఖ్యాతిని, పరిపాలనను ప్రపంచ దేశాల ప్రశంసలను అందుకునేలా రూపొందించిన మన రాజ్యాంగ రూపకర్తలకు, సుపరిపాలనను అందించిన మన దేశ నాయకులకు శతకోటి వందనాలు తెలిపారు. నేడు ప్రపంచంలో రెండో వంతు జనాభా కలిగిన భారత దేశము, ఇంత సుభిక్షంగా సురక్షితంగా పాలన కొనసాగిస్తూ ప్రపంచ నాయకుల మన్ననలను పొందడం గర్వకారణం అని, అలాగే మహానుభావుడు అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల కంటే గొప్పదని, అందరికీ ఆదర్శంగా ఉందని కులమతాల ఆధారంగా సమాజాన్ని నిర్మించలేమని సమధర్మ, సమభావన, జాతీయ వాదం మానవతావాద భావనలతో ముందుకెళ్లి దేశానికి కాపాడాలని రాజ్యాంగ విలువలను కాపాడుతూ, రాజ్యాంగ ఫలాలను అట్టడుగులో ఉన్న ప్రతి ఒక్కరికి అందించి "సబ్ కే సత్", "సబ్ కా విశ్వాస్", "హౌర్ సబ్ కా ప్రయాస్" అంటూ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచ విదేశాల కెల్లా భారత్ చాలా గొప్ప దేశమని, విశ్వ గురువుగా వర్ధిల్లుతుందని అలాగే దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల నుండి కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యరావు, కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్, పాపారావు, షాజహాన్, దాసరి శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా గణేష్ నేత...



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ లోని పలు కాలనీల్లో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా గణేష్ నేత పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలు పరిచిన రోజు జనవరి 26 న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం అన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత దాదాపు మూడు సంవత్సరాలు శ్రమించి మేధావులు, స్వతంత్ర సమరయోధులు, కవులు కళాకారుల సలహాలు సూచనలతో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన, రాజ్యాంగ కొర్ కమిట్ చైర్మన్ డాకర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పర్యవేక్షణలో రాజ్యాంగాన్ని ప్రజలకు అంకితం చేసిన రోజు జనవరి 26 అన్నారు. ఈ రాజ్యాంగం వల్లనే మనము సమస్త హక్కులను నేడు పొందగలుగుతున్నామని పేర్కొన్నారు. 1950 జనవరి 26 నాడు తొలి వందనం స్వీకరించిన రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ కి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దక్షిణ ఆఫ్రికాలోని అత్యంత ఎత్తైన శిఖరం అంకుంగ గువా పర్వతం ఎక్కిన బోరంపేట వాసి...



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**

తెలంగాణ హైదరాబాద్ బోరంపేట్ కు చెందిన యువకుడు పలుపునూరి తులసి రెడ్డి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణాఫ్రికాలోని అత్యంత ఎత్తైన పర్వతం అకోంకాగువా 6961 మీటర్ల అదిరోహించి జాతీయ జెండాను ఎగుర వేశాడు. ప్రపంచంలో కఠిన పర్వత శిఖరాలలో ఈ శిఖరం ఒకటిగా ఇప్పటికే పేరుగాంచింది. మానసిక స్థిరత్వం , పట్టుదలతో తులసి రెడ్డి పర్వతారోహన ఈ నెల 22న మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేసాడు.. ఈయన గతంలో ఆఫ్రికా అత్యంత ఎత్తైన పర్వతలను కిల్లి మంజారో(5895) యూరప్ లో అత్యంత ఎత్తైన ఎల్బస్ పర్వతం(5642) శిఖరాలను కూడా అధిరోహించాడు. ఈ ఏడాదిలో ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహించి లక్ష్యాన్ని చేరుకుంటానంటున్నాడు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూకట్ పల్లి సిఐ ముత్తు...



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**
వివేకానంద నగర్ డివిజన్ లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సీఐ ముత్తు, ఎస్సైలు రామకృష్ణ, దీక్షిత లు హాజరై అధ్యక్షులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీఐ ముత్తు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కాలనీలో కలిసి మెలిసి ఇలాగే కార్యక్రమాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం పురేందర్ రెడ్డి మాట్లాడుతూ విస్డం స్కూలు యజమాన్యాని కి, ఉపాధ్యాయులకు, పాఠశాల విద్యార్థులకు, కాలనీవాసులకు, వెల్ఫేర్ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు, పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి ప్రసాద్, సూర్యనారాయణ, సుధాకర్, టైగర్ పురుషోత్తం, కిషోర్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, రవి కిరణ్, కృష్ణమూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ జలంధర్ రెడ్డి నరేందర్ రెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి



**మేడిపల్లి, వెలుతురు:**
ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డి అన్నారు. ఆదివారం మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు నిర్వహించిన ఆటల పోటిలలో ఆయన పాల్గొన్నారు.. ఈ మేరకు క్రీడల్లో నైపుణ్యత కనబర్చిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతులు అంద చేశారు.. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిత్యం వార్తా సేకరణలో ఉండే జర్నలిస్టులకు ఇలాంటి ఆటల పోటీలు మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలిగిస్తాయని వివరించారు.. ఈ మేరకు సీఐ గోవింద్ రెడ్డిని మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కల్యూరి ఎల్లయ్య, కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రాములు యాదవ్, జాయింట్ సెక్రటరీ వడ్డేమాను సుందర్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం..
## భారత రాజ్యాంగం

**మేడిపల్లి, వెలుతురు:-**



భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్యూరి ఎల్లయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగామని కొనియాడారు.. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎన్.రాము యాదవ్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సలహాదారులు, కో అర్డీనేటర్, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ సంగం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్పల్లి వెలుతురు జనవరి 26:**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కూకట్పల్లి లోని తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ సంగం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భవన్ లో మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఎందరో మహానుభావుల త్యాగఫలం.. కోట్లాది భారతీయుల గణతంత్ర దేశం మన భారత దేశం అని తెలిపి జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉద్యోగుల జెఎసి చైర్మన్ , తెలంగాణ నాన్ గెజెటెడ్ ఆఫీసర్స్ సంగం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బి రవి ప్రకాష్ , గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అయినా మిఠాయిలు పంచి జిల్లా ఉద్యోగులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,కేంద్ర సంగం ఇసి సభ్యులు శశికాంత్ అసోసియేట్ ప్రెసిడెంట్, శామ్యూల్ పాల్ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, నజీమా – కుత్బుల్లాపూర్ యూనిట్ ప్రెసిడెంట్/ జాయింట్ సెక్రటరీ – సత్య జ్యోతి రాంచందర్– మల్కాజిగిరి ప్రెసిడెంట్ , సెక్రటరీ , వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ / అరుణ శ్రీనివాస్ మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్ , ఉపాధ్యక్షుడు లక్ష్మీ నారాయణ కలెక్టరేట్ యూనిట్ కోశాధికారి అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## నత్తి మైసయ్య ఆధ్వర్యంలో ఘనంగా "గణతంత్ర దినోత్సవ వేడుకలు"

- అంబేద్కర్ త్యాగ ఫలితమే భారత రాజ్యాంగం
- ప్రపంచంలోనే అత్యుత్తమమైనది మన భారత రాజ్యాంగం
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య

**బోడుప్పల్ వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 310వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణం కోసం తన జీవితాన్ని ధారపోసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని,అంబేద్కర్ త్యాగఫలమే నేటి గణతంత్ర దినోత్సవ వేడుకలని, చాలా ప్రాంతాలను గణతంత్ర దినోత్సవం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టడం లేదని అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 వసంతాలు కావస్తున్న ఈ శుభ సందర్భంగా భారత పౌరులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను ప్రతినిత్యం స్మరించుకోవాలని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,మందుల సూర్య కిరణ్,ఎక్కిరాల లక్ష్మీ నరసింహ,మహిళా నాయకురాలు లత,గిరి,కామగల బాబు,గరుగుల యాకయ్య,వెన్నెల,ఆటో యూనియన్ నాయకులు,భవన నిర్మాణ సంఘం నాయకులు,మైసగళ్ళ శ్రీకాంత్,యేసు రాజు,కంచి సతీష్,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

- మాతృ అభయ ఫౌండేషన్ అనాధాశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి



**మేడిపల్లి వెలుతురు:**
గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మాతృ అభయ ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని దృఢంగా నమ్మి ఎంతోమంది అనాధలకు ఆశ్రయం కల్పిస్తు అండగా నిలబడుతున్న మాతృ అభయ అనాధాశ్రమం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అదేవిధంగా హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు అనేక సేవా కార్యక్రమాల నిర్వహించడం గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి పరమేష్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ మెంబర్స్ బలరాం సురేందర్ బీరప్ప జంపన్న క్రాంతి శ్రీనివాస్ అనిల్గిరి



వీరస్వామి కుమార్ సురేష్ మరియు మాతృ అభయ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ శ్రీకాంత్ శ్రీనివాస్ జగన్,తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

- పలుకాలనీలలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి...

**మేడిపల్లి, వెలుతురు:-**



76వ గణతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ లో జెండా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ మేరకు స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి డివిజన్ లోని విహరిక, శ్రీసాయి నగర్ కమ్యూనిటీ హాల్, సాయి నగర్ కామన్, సాయి హిల్స్, క్రాంతి కాలనీ, శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలతో పాటు కార్లు అకాడమీ, ఇంద్రప్రస్తా ఎంక్లేవ్, 25వ డివిజన్ పార్టీ ఆఫీస్ నందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.. క్రాంతి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ వేడుకల్లో మేడిపల్లి ఎస్సై నర్సింగ్ రావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మేడిపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ



కార్యక్రమంలో మేయర్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.. తెల్లదొరల నుండి బంధ విముక్తి చేసి స్వేచ్ఛను అందించిన మహనీయులను ఎప్పటికీ మరిచిపోవద్దు అని తెలిపారు ఆయన.. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ పాటు 25వ డివిజన్ లోని కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, పెద్దలు, మహిళలు, యువకులు కాలనీల వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించిన జీవన్ కుమార్ రెడ్డి



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, జనవరి 26:**
అబ్దులాపూర్ మెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాగు నీటి సౌకర్యం ను స్వంత డబ్బులతో విద్యార్థులకు ప్యూరీ ఫైరీ నీటి సౌకర్యం ను అబ్దుల్లా పూర్ మెట్ గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ మొగుళ్ల జీవన్ కుమార్ రెడ్డి కల్పించారు, జీవన్ కుమార్ రెడ్డి తన సొంత డబ్బులు లక్ష ఐదు వేల రూపాయలతో విద్యార్థుల కోసం నీటీ సౌకర్యం కల్పించారు, ఈ కార్యక్రమం చేపట్టిన జీవన్ కుమార్ రెడ్డి ని గ్రామ ప్రజలు అభినందించారు , అలాగే పాఠశాల విద్యార్థులు తమకు కావాల్సిన మంచి నీటి సౌకర్యం కల్పించినందుకు ఆయనకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు,ద

## విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేసిన కార్పొరేటర్ జీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 26:**
హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆదివారం నాడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించిన ఆటపాటల్లో విజయం సాధించిన విద్యార్థులకు జీవన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధా యులు ఇందిరా ,హయత్ నగర్ గ్రామ వివిధ పార్టీల నాయకులు బోడ బిక్షపతి, బీజేపీ మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,పాఠశాల సిబ్బంది శ్రీనివాస్ , గంగాధర్ , శివ , నిరంజన్ , నిర్మల, గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## తారామతి పేట్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన చైర్మన్



**వెలుతురు. పెద్ద అంబర్ పేట్, జనవరి 26:**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తారామతి పేట్ గ్రామంలో సుమారు 50,లక్షల మున్సిపాలిటీ నిధులతో వివిధ అభివృద్ధి పనులను ఆదివారం నాడు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ చైర్మన్ పండుగల జయశ్రీ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంపూర్ణ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు గ్యారల శ్రీనివాస్ గౌడ్, ఓరుగంటి సుజాత, జొర్క శ్రీరాములు, పసుల రాజేందర్,అబ్దుల్లాపూర్ మెట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మూల కిరణ్ కుమార్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మూల ప్రవీణ్ కుమార్ గౌడ్ మరియు గ్రామప్రజలునాయకులుపాల్గొన్నారు,

## హయత్ నగర్ కోర్టు లో గణతంత్ర దినోత్సవ వేడుకలు : బొడ్డు బిక్షపతి గౌడ్

**వెలుతురు, హయత్ నగర్, జనవరి 26:**
హయత్ నగర్ కోర్టు లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు హయత్ నగర్ కోర్ట్ మరియు చైర్మన్ టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ XIV వ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రద్ధ సెహగల్ మరియు %శ్రీశ% వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్ లు పాల్గొన్నారు,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన శ్రద్ద సెహగల్ జెండా ఎగురావేసిన అనంతరం కార్యక్రమన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్బంగా బార్ అసోసియేషన్ హయత్ నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అమలు పరచిన రోజును ఘనంగా జరుపుకోవడం మన అదృష్టమన్నారు ,రాజ్యంగం ద్వారా ప్రజలకు ఎన్నో హక్కులు సంక్రామించయని,నేడు మనము ఈ ఉచ్చ స్థితిలో ఉండటానికి భారత రాజ్యాంగం ముఖ్య



కారణమని భిక్ష పతి తెలిపారు, భారత రాజ్యాగన్ని గౌరవించు కోవాలని అదే విధంగా న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సహకారంతో నిర్మించిన నూతన బార్ అసోసియేషన్ ను అతి త్వరలో హైకోర్టు జడ్జి ల చేతుల మీదుగా ప్రారంభిచడం జరుగుతుందని తెలిపారు,ఈ బార్ అసోసియేషన్ రూమ్ లో అన్ని ఐట్పాట్లు ఉన్నాయని చెప్పారు,ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్, కోశాధికారి తొర్పునూరి ఈశ్వర్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, మహిళా కార్యదర్శి తూమ్ సరితా, కార్యనిర్వాహక సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, ఎరబెల్లి మహేందర్ రెడ్డి, సోమపంగు రాజేష్, సునగంటి జయసుధ, అవనగంటి నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు మోడెమ్ ప్రభాకర్ గౌడ్, రామ్మోహన్, సోమయ్య,గజ్జెల సైదిరెడ్డి, రమేష్ గౌడ్, భార్గవి,శ్రీదేవి మరియు కోర్టు సూపరింటెండెంట్స్ దారా రాములు, వార్యావర్త శారదా, నాజార్ లక్ష్మి నరసింహారెడ్డి, కోర్టు గుమస్తా సాంబ, కోర్టు పురుష మరియు మహిళా సిబ్బంది పోలీస్ సిబ్బంది మరియు జిఛ్ఎంసి సిబ్బంది అధిక సంఖ్యలో పాలుగొని ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు,

# సంపాదకీయం..

## నక్సల్స్ లేని దిశగా భారత్

అయిదు దశాబ్దాలకుపైగా ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుం డా చేసిన మావోయిస్టు ఉద్యమం దేశంలో ఇప్పుడు కనుమరు గు కానుందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఒకప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలకు విస్తరించిన ఈ ఉద్యమం ఇప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. దండకారణ్య ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగి స్తున్న మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత రెండు మూడేళ్లుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.2026 మార్చి చివరినాటికి మావోయిస్టురహిత దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత జోరందుకుంది. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుబెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.తాజాగా రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో కీలక నేతలు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో చలపతి ప్రధాన నిందితుడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఇతనిపై కోటి రివార్డు ఉండడం గమనార్హం. రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలయిన గరియాబంద్, నౌపాడ జిల్లాల అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తిరుగుతున్నారన్న నిఘావర్గాల సమాచా రం ఆధారంగా చత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా వెయ్యి మందికిపైగా కలిసి మూడు రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. కొత్త ఏడాది ప్రారంభమయిన 20 రోజుల్లోనే ఇప్పటివరకు 40 మందికి పైగా మావోయిస్టు లు మృతి చెందారు. ఈ నెల 16న బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌లో జరిగి న ఎన్‌కౌంటర్‌లో18 మంది మావోయిస్టులు హతమయ్యారు. రెండు ఎన్‌కౌంటర్లలో పలువురు కీలక నేతలు హతమైనట్లు మావోయిస్టు వర్గాలే అంగీకరించాయి. ఇక గత ఏడాది జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో 219 మం ది నక్సల్స్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టాయి.వీరంతా బస్తర్ ప్రాంతంలో హతమైనవారే. ఎన్‌కౌంటర్ల సందర్భంగా భద్రతా దళాలు ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళు లాంటి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు దంప్‌ల ను స్వాధీనం చేసుకున్నాయి. అంతేకాకుండా 800 మందిని అరెస్టు చేయ గా, మరో 802 మంది ఆయుధాలను వదిలిపెట్టి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా స్పందిస్తూ నక్సల్ ఉద్యమం అవసాన దశలో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం.అమిత్ షా వ్యాఖ్యలు నిజమేనని కొంతకాలంగా జరుగుతున్న ఘటనలను చూస్తే అర్థమవుతుంది. నక్సల్స్‌కు ఆయువుపట్టయిన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఏర్పడడంతో కేంద్రం బస్తర్ అటవీ ప్రాంతంలో చేపట్టిన 'ఆపరేషన్ ప్రహార్'కు స్థానిక బలం కూడా తోడయింది. అత్యాధునిక ఆయుధాలు,డ్రోన్లు లాంటి సాంకేతికతతో కేంద్రబలగాలు చేపట్టే గాలింపు చర్యలకు రాష్ట్ర పోలీసు బలగాలు దన్నుగా మారాయి.దీంతో బలగాలు గత కొన్ని నెలలుగా అడవంతా జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుపడితే చాలు విగతజీవులుగా మారిపోతున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలగా నక్సల్స్ ఉద్యమంలోకి కొత్తగా రిక్రూట్‌మెంట్లు జరగడం లేదు. ఒకప్పుడు యువతను పెద్దగా ఆకర్షించిన ఈ ఉద్యమం ఇప్పుడు ఆ స్థాయిలో వారిని ఆకట్టుకోలేకపోతోంది. మరోవైపు అభివృద్ధి ఫలాలు తెచ్చిన మార్పు ఫలితంగా యువకులు ఎక్కువ మంది చదువులు, ఉద్యోగాలవైపు మొగ్గ చూపుతున్నారు.అంతేకాదు అయిదు దశాబ్దాల ఉద్యమంలో సాధించింది ఏమీ లేదని, వేలాది మంది బందూకులకు బలిగావడం ఒక్కటే మిగిలిందని వారికీ అర్థమవుతోంది. దళంలో ఉన్న కీలక నేతల్లో చాలామంది వయోభారానికి తోడు అనారోగ్యాల బారిన పడ్డంతో జనజీవన స్రవంతిలో కలవడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా అన్ని సాయుధ పోరాటాలలాగే ఈ ఉద్యమం కూడా రోజురోజుకు చిక్కి శల్యమవుతోంది. కనుమరుగు కావడం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది.

## హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి కి ఉత్తమప్రశంసాపురస్కారం

### పలువురికి ఉత్తమ ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 26:** హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి ఉత్తమ వైద్య అధికారిగా ఎంపికయ్యారు. ఆయనకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఆయన ప్రశంసా పత్రం ను డాక్టర్ వెంకటి అందుకున్నారు,అలాగే హైదరాబాద్ జిల్లా లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్న ఉద్యోగులు డాక్టర్ మురళీధర్. డాక్టర్ సుభాన్, డాక్టర్ రాజ్య లక్ష్మి, శ్రీరాములు, ఉమా,సుగుణ, మౌనిక ప్రియదర్శిని,మౌనిక, శరత్ బాబు,వాణి, కవిత,శైలజ తదితరులకు ప్రశంసా పత్రాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అందించారు,

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శంకర్ పల్లి వెలుతురు జనవరి 26**



క్లబ్ సంకల్ప్ - ఐఎఫ్‌ఎచ్ఇ యొక్క అధికారిక నాయకత్వం మరియు నేషన్ బిల్డింగ్ క్లబ్, రంగా రెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలానికి చెందిన దొంతనపల్లి గ్రామంలోని మండల పరిషద్ ప్రాధమిక పాఠశాల విద్యార్థులతో కలసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గ్రామ పంచాయత్ సెక్రటరీ, మాజీ సర్పంచ్, యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు రావడం జరిగింది. ప్రిన్సిపల్ మరియు హెడ్ మాస్టర్ చేతుల మీదుగా జెండా ఎగురవేయడం ద్వారా కార్యక్రమం మొదలయింది. పిల్లలు, సంకల్ప్ సభ్యులు మరియు అతిథులు జెండాకు వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. పిల్లలు చక్కటి నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. సంకల్ప్ సభ్యులు వారు నిర్వహించిన కెవిఎస్ పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మొమెంటోస్ అందజేసి అభినందించడం జరిగింది. అలాగే పిల్లలకు తినుబండారాలను పంచిపెట్టారు. ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం కార్యక్రమం ద్వారా పిల్లలలో దేశ భక్తి, సమాజ సేవాభావాన్ని పెంపొందించాలన్న క్లబ్ సంకల్ప్ యొక్క ఉద్దేశం ఎంతో అభినందించదగినది.

## డ్రీమ్స్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

- **విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్...**



**వెలుతురు,హైదరాబాద్, 26 జనవరి :** అంబర్ పేటలోని డ్రీమ్స్ కిడ్స్ అప్ప ర్ ప్రైమరీ స్కూల్ లో 76వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బహుమతులను అందజేశారు. విద్యా ర్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకర్పల్లి లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శంకర్పల్లి వెలుతురు జనవరి 26**
శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ఆటో యూనియన్ లారీ మరియు డీజీఎం ల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు వాళ్ల వల్ల స్థలాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఒకరు ఒకరు కలుసుకొని 76 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంజాపూర్ లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**తుర్కయంజాల్ వెలుతురు జనవరి 26:**



భారత్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ లో మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి అధ్వర్యం లో DR.బాబా సాహెబ్ అంబేద్కర్ ని గౌరవిస్తూ క్షీరాభిషేకం నిర్వహించి బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ వ్యవహరించిన తీరుని గర్హిస్తూ కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు బోసుపల్లి ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి బచిగళ్ల రమేష్ ఇబ్రహీం పట్నం నియోజకవర్గం పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ గౌడ్ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి మాట్లాడుతు స్వాతంత్ర్య అనంతరం కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారి పట్ల అనేక సార్లు అవమాన పరిచ్చారు పైగా అంబేద్కర్ ను బిజెపి అవమానపరిచిందని దుష్ప్రచారం మొదలు పెట్టింది కాబట్టి బిజెపి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ ను అవమాన పరిచిన తీరును గ్రామ గ్రామాన ప్రచారం చెయ్యాలని వారు కోరారు. జరిగిన సంఘటనలు ఎస్ సి, ఎస్ టి బస్తీలలో కాంగ్రెస్ ప్రచారాన్ని వివరిస్తూ బిజెపి పార్టీ అంబేద్కర్ ని స్మరించిన విషయాన్ని స్పష్టంగా వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మున్సిపాలిటీ బూతు నాయకులు పాల్గొన్నారు

### సామాజిక ఉద్యమ కారులు మంద కృష్ణన్నకు పద్మశ్రీ దక్కడం పట్ల బీసీ సంక్షేమ సంఘం హర్షం

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసమే కాకుండా చిన్న పిల్లల గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల కోసం అంతేకాకుండా ఇంకెన్నో సామాజిక పోరాటాలు చేసిన మందకృష్ణ అన్నకు పద్మశ్రీ ఇవ్వడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వర్షం వ్యక్తం చేస్తున్నట్లు లింగం గౌడ్ పేర్కొన్నారు

## రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ ను పోలిన కళాకారుడు నర్సింహా రెడ్డి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 26:** సిపియం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహా సభల సందర్భంగా ప్రముఖ రాజకీయ కళాకారుడు జక్కిడి నర్సింహ రెడ్డి వేసిన అంబేద్కర్ వేష ధారణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది, కాగా ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భం గా నర్సింహ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన హక్కులను ప్రజలకు నర్సింహ రెడ్డి వివరించారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా కళాకారులు పాల్గొని సీపీఎం పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయాలని నర్సింహ రెడ్డి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల తల్లారం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చేవెళ్ళ వెలుతురు జనవరి 26**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రాథమిక పాఠశాల తల్లారం చేవెళ్ల మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు పలకలు పెన్నులు పెన్సిల్లు బుల్కాపూర్ బిక్షపతి వితరణ చేయడం జరిగింది. మరియు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన వారికి కూడా వారే బహుమతులను అందించడం జరిగింది. పాఠశాలకు దుద్దాగు రాజు కూడా నోట్ బుక్కులు పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మరియు తల్లారం గ్రామ కార్యదర్శి రోషన్ యువజన సంఘం అధ్యక్షులు అంజద్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ గ్రామ పెద్దలు రాజు శేఖర్ రవీందర్ రమేష్ గారు సాంబశివుడు యాదమ్మ ప్రవీణ్ దీపక్ మరియు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## హాయత్ నగర్ నారాయణ పాఠశాలలో ఘునంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హయత్ నగర్ వెలుతురు జనవరి 26:** నారాయణ పాఠశాలలో ఘనంగా 76 వ గణతంత్రదినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణ ఏ. జి. యం. రవీంద్రబాబు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, జెండా ఎగురవేశారు. పాఠశాల నిబంధనల ప్రకారం గౌరవ వందనాలు అగ్ని, నాగ్ , పృధ్వి, త్రిశూల్ హౌస్ తో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థినులు స్వాతంత్ర్య - సమరయోధుల వేషధారణలో వచ్చారు, వారి యొక్క గొప్పతనాన్ని గురించి గుర్తు చేస్తూ ముఖ్య అతిథి ఎ.జి.యం. రవీంధ్రబాబు గారు. మాట్లాడారు. మరియు విద్యార్థులు వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ- ఛాంప్స్ కో ఆర్డినేటర్ వాణి, మరియు వైస్ ప్రిన్సిపాల్ మానన ఈ - కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య. పాఠశాల ఏఓ చంద్రశేఖర్ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలపిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని వై జంక్షన్, జైస్వాల్ బాడ, బగ్గీ ఖానా, చంద్రానగర్, గురునానక్ స్కూల్ విట్టల్ వాడి, దత్త నగర్ మొదలైన ప్రాంతాల్లో జండా ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ





**రాజేంద్రనగర్ నియోజకవర్గం వెలుతురు జనవరి 26:** ఆదివారం రోజున పుట్టినరోజు సందర్భంగా పత్తి జైదీప్ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ చేవెళ్ల పార్లమెంట్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంజన్ కుమార్ గౌడ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బొక్క బాల్ రెడ్డి మల్లారెడ్డి మల్లేష్ యాదవ్ విజయ్ రాజగోపాల్ గౌడ్ లక్ష్మీనారాయణ ఓ బీసీ మూడుసార్ జిల్లా అధ్యక్షులు నాగేష్ యాదవ్ నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆదిత్య రెడ్డి శివరాజ్ మరియు అనేకమంది నార్సింగ్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయం, వివిధ కాలనీ లలో జాతీయ జెండాని ఆవిష్కరించిన బొక్క బాల్ రెడ్డి




**ఉప్పరపల్లి వెలుతురు జనవరి 26:** బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయం ఉప్పరపల్లి రాజేంద్రనగర్ లో మరియు ఉప్పర్ పల్లి బస్ స్టాప్ సాయిబాబా మందిర్ దగ్గర జాతీయ పతాకం ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విట్టల్ గోనె శ్రీకాంత్ రెడ్డి మోహన్ రెడ్డి మహేష్ ముదిరాజ్ పెంటారెడ్డి కర్ణాకర్ గౌడ్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మోహన్ రెడ్డి నర్సింగ్ రామకృష్ణ పవన్ వంశీ మరియు అనేకమంది పాల్గొనడం జరిగిందిద.

## ఇంజాపూర్ లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకులు

**తుర్కయంజాల్ వెలుతురు జనవరి 26:**



భారత్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ లో మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి అధ్వర్యం లో DR.బాబా సాహెబ్ అంబేద్కర్ ని గౌరవిస్తూ క్షీరాభిషేకం నిర్వహించి బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ వ్యవహారించిన తీరుని గర్హిస్తూ కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు బోసుపల్లి ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, కోశాధికారి బచిగళ్ల రమేష్ ఇబ్రహీం పట్నం నియోజకవర్గం పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ గౌడ్ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి మాట్లాడుతు స్వాతంత్ర్య అనంతరం కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారి పట్ల అనేక సార్లు అవమాన పరిచ్చారు పైగా అంబేద్కర్ ను బిజెపి అవమానపరిచిందని దుష్ప్రచారం మొదలు పెట్టింది కాబట్టి బిజెపి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ ను అవమాన పరిచిన తీరును గ్రామ గ్రామాన ప్రచారం చెయ్యాలని వారు కోరారు. జరిగిన సంఘటనలు ఎస్ సి, ఎస్ టి బస్తీలలో కాంగ్రెస్ ప్రచారాన్ని వివరిస్తూ బిజెపి పార్టీ అంబేద్కర్ ని స్మరించిన విషయాన్ని స్పష్టంగా వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మున్సిపాలిటీ బూతు నాయకులు పాల్గొన్నారు

### భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నార్సింగ్ మున్సిపాలిటీలో

## జాతీయ జెండాని ఎగరవేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ



**నార్సింగ్ వెలుతురు జనవరి 26:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నార్సింగ్ మున్సిపాలిటీలో గౌరవనీయులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ చేవెళ్ల పార్లమెంట్ జాతీయ జెండాని ఎగరవేయడం జరిగింది మరియు సవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో రక్తదాన శిబిరం నిర్వహించడం పత్తి జయదీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించిన రోజు సమిధాన్ గౌరవ్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ద్రోణుని ఎండగాడుతూ కాంగ్రెస్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది బిజెపి రిజర్వేషన్లు తీసివేస్తాదని దళితులకు అన్యాయం జరుగుతుందని ప్రలోభాలు పలుకుతున్న కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దని రాజ్యాంగాన్ని 100% బిజెపి పార్టీ నరేంద్ర మోడీ గారు అవలంబిస్తున్నారని విశ్వేశ్వర్ రెడ్డి గారు కొనియాడారు బిజెపి పట్ల సబ్కా సాత్ సబ్కా వికాస్ ప్రతి ఒక్కరికి పైనున్న పథకాలు కింది స్థాయికి అందాలనే లక్ష్యం బిజెపిది నరేంద్ర మోడీ జీ విశ్వేశ్వర్ రెడ్డి గారు అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంజన్ కుమార్ గౌడ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బొక్క బాల్ రెడ్డి



రాజగోపాల్ గౌడ్ లక్ష్మీనారాయణ ఓ బీసీ మూడుసార్ జిల్లా అధ్యక్షులు నాగేష్ యాదవ్ నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆదిత్య రెడ్డి శివరాజ్ మరియు అనేకమంది నార్సింగ్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు




**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 26:** సమీకృత కార్యాలయాల సముదాయంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.ఆదివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో



76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు.స్వాతంత్ర్య సమర యోధులు ఎమ్. రాంరెడ్డి గారిని కలెక్టర్ గారు సత్కారం చేశారు. గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, రవాణా, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్ సందర్శించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మహేశ్వరం, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, ఇబ్రహీంపట్నం, కేజీవీబీ, మహాత్మాగాంధీ జ్యోతిబా పులే స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాదర్ గుల్, జిల్లా పరిషత్ హై స్కూల్, తుక్కుగూడ, తెలంగాణ మైనార్టీ హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని



నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డి.సి.పి సునీత రెడ్డి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను భారతరత్నతో గౌరవించింది బిజెపి

### ఎన్నికల్లో ఓడ గొట్టి అవమానించింది కాంగ్రెస్ పార్టీ



- **సంస్థాన్ నారాయణపురం గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనగోని దేవేందర్ యాదవ్**

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 26:** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి మండల కార్యాలయంలో అధ్యక్షుడు సుర్విరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వచన బోయిన దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ. ఇంట్లో వంట మనిషిని పెట్టి ఎన్నికల్లో గెలవకుండా చేశారు.అంబేద్కర్ రెండు పర్యాయాలు ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొంటే ఓడ గొట్టిది కాంగ్రెస్ పార్టీ. అంబేద్కర్ ను తీవ్రంగా అవమానించిందని కాంగ్రెస్ మాత్రమే. బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ కు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ను ఇచ్చి గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టింది. లండన్ లో తను నివసించి చదువుకున్న ఇంటిని భారత ప్రభుత్వం కొని అంబేద్కర్ మ్యూజియంగా తీర్చిదిద్దింది. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు సమానంగా అందాలని నాటి రాజ్యాంగ నిర్మాతలు దాదాపు 3 సంవత్సరాల కష్టపడి రూపొందించారు.నేటి తరం పౌరులకు భారత రాజ్యాంగం పైన అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దాసోజు వెంకటాచారి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర్ నరసింహ గౌడ్, జిల్లా నందగిరి జగత్ గౌడ్, గొల్లూర్ యాదగిరి సాగర్, సంపతి సుధాకర్ రెడ్డి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,వీరమల్ల జంగయ్య, బద్దం యాదయ్య, కట్కూరి వెంకటేష్, ఇంద్ర సేనా రెడ్డి, సికిలమెట్ల వెంకటేష్, ఉష్కాగులా గిరిబాబు,పొట్ట యాదగిరి, వడ్డేపల్లి శంకర్, మంజునాథ్ రెడ్డి,సాయి తదితరులు.

## ఉత్కృష్ట సేవా పథకం అందుకున్న నోముల నర్సయ్ ఆర్ ఐ యూసుఫ్ గూడ

### గ్రామానికి గర్వకారణం అని తెలిపిన గ్రామ పెద్దలు, యువకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26** మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల నరసయ్య ఆర్ఐ (రిజర్వుడు ఇన్స్పెక్టర్) యూసుఫ్ గూడ కేంద్ర ప్రభుత్వం అందించే ఉత్కృష్ట సేవా పథకం జనవరి 26 సందర్భంగా ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్ యూసుఫ్ గూడ టీజీఎస్పి మురళీకృష్ణ సార్ చేతుల మీదుగా పొందడం చాలా గర్వంగా ఉంది. అని పత్రికా ప్రకటనలో తెలిపినారు. వాస్తవానికి నోముల నర్సయ్య చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, చిన్న చిన్న కూలి పనులు చేస్తూ హాస్టల్లో ఉంటూ వారి కుటుంబాన్ని పోషిస్తూ ఆర్థికంగా చితికి పోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క సిద్ధాంతాలను బలంగా నమ్మి కష్టపడి చదివి 12 బెటాలియన్ లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి నేడు యూసుఫ్ గూడ ఆర్ ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు. అతనిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో పదిమందికి పైగా పోలీసు ఉద్యోగాలు పొందినారు వారి కుటుంబంలో ఇద్దరు సోదరులు వారి కుటుంబ సభ్యులు గవర్నమెంట్ ఉద్యోగంలో ముందుకు సాగడం కేవలం ఆయన యొక్క కృషి ఫలితమే ఎన్నో కష్టాలను ఓర్చుకొని పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ జనవరి 26 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందించే ఉత్కృష్ట సేవా పథకం పొందడం మండలానికి చాలా గొప్ప విషయమని గత జూన్ 2 ఉత్తమ పోలీస్ అవార్డు తీసుకోవడం కూడా చాలా గర్వకారణం అని, గ్రామ ప్రజలు నరసయ్య స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు ఆనందం తెలిపినారు. ఏది ఏమైనా నీర్నంల గ్రామానికి రాష్ట్రస్థాయిలో అవార్డులు తీసుకురావడం చాలా గొప్ప విషయమని నరసయ్య చిన్ననాటి స్నేహితులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేసినారు.

## డాక్టర్ వీరమల్ల లింగస్వామి గౌడ్ ను సన్మానించిన కొమ్మాయిగూడెం గ్రామ ప్రజలు





**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26** మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ వీరమల్ల లింగస్వామి గౌడ్ ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జనవరి 26 రోజున కోమ్మాయిగూడెం ప్రభుత్వ పాఠశాల నందు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ లింగస్వామి గౌడ్ ను గ్రామ పెద్దలు పాఠశాల హెడ్మాస్టర్ టీచర్స్ ఘనంగా సన్మానించినారు. అనంతరం డాక్టర్ లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి ఒక లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యంతో ముందుకు సాగాలని చిన్ననాటి నుండి గ్రామానికి మంచి పేరు తేవాలన్న అనే లక్ష్యంతో నా తల్లిదండ్రుల సహకారంతో ముందుకు సాగాను నా యొక్క చిన్ననాటి కలను గ్రామ ప్రజల సహకారంతో సాధించినందుకు నేను చదువుకున్న పాఠశాలలో నన్ను సన్మానిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్ గా ఆకిటి శ్రీనివాస్, గోపగోని అశోక్ గౌడ్ లు ఊరంతా మమేకమై చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ స్కూల్ దగ్గరికి వచ్చి వీరమల్ల లింగస్వామి గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, కృష్ణ, ఎర్రశేఖర్, గణేష్, బండ మధుకర్ రెడ్డి, బుర్ర శ్రీశైలం, రమేష్, మహేష్, కల్లూరు శివ, బాలగోని గణేష్, అంజిచారి, మహేష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కాట0, బెల్లి లింగస్వామి, మృత్యుంజయులు, వీరేశం, బాలగోని శివ, తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:**



తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌లోపల ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భారత్ మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారత మాతకు మహా హారతి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు పటాకులు కాల్చడంతో హుస్సేన్ సాగర్‌లోని రెండు బోట్లకు నిప్పంటుకుంది. ఒక్కసారిగా ఒక్కసారిగా వ్యాపించిన మంటలతో బోట్లు కాలి బూడిదయ్యాయి. దీంతో పడవల్లో ఉన్న పలువురికి గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగినప్పుడు బోట్లలో ఉన్న 15 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన డీ సునీల్ (35), ప్రణీత్ (32) సికింద్రాబాద్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు.

# కాటమయ్య గుడి నిర్మాణానికి రూ,,50,116/-(యాభై వేలు నూట పదహార్లు ) భారీ విరాళం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్

## విగ్రహ ప్రతిష్టాపనకు సమ్మి గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఇంటికన్నె గౌడ కులస్తులు





**కేసముద్రం వెలుతురు జనవరి 26:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి) గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,,50,116/- (యాభై వేల నూట పద హార్లు రూపాయలు )రూపాయల భారీ విరాళం అందజేశారు... ఈ సందర్భంగా ఇంటికన్నె గౌడ సంఘం అధ్యక్షుడు గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటికన్నె గ్రామంలో గౌడ కులస్తులు 5 గుంటల స్థలంలో శ్రీ కంఠమహేశ్వరుడి గుడి నిర్మించుకుంటున్న విషయం తన దగ్గరకు వెళ్లి తెలియజేయగానే సమ్మయ్య గౌడ్ ఒక గౌడ కులస్తుడిగా మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులుగా వెంటనే స్పందించి గుడి నిర్మాణం కొరకు 50 వేల నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించడం వారి గొప్ప ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు...మేము అడగగానే వెంటనే మమ్మల్ని ఆదరించి మాపై ప్రేమతో మా గౌడ కులస్తుల అభివృద్ధికి తోడ్పడుతూ మాకు అండగా నిలబడడమే కాకుండా ఇంతటి సహాయాన్ని అందించడం గర్వించదగ్గ విషయమనీ,మాకు భరోసా కల్పిస్తున్న వ్యక్తి సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మా గౌడ సంఘం తరఫున ఎల్లవేళలా అండదండలు ఉంటాయని,ఇటువంటి వ్యక్తినే ప్రజలు కావాలను కుంటున్నారని అన్నారు. అదేవిధంగా యూత్ అధ్యక్షులు నలమాస సందీప్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఎన్నో గుడి నిర్మాణాలకు విరాళాలు అందజేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వ్యక్తి ఎలాంటి పదవులు లేకుండా మండల కేంద్రంలో ని ఏ గ్రామానికి చెందిన వారైనా వచ్చి అన్నా మాకు మీ సహాయం కావాలి అని అడగగానే ఏదో ఒక సహాయం రూపంలో విరాళాలు అందజేస్తున్న గొప్ప మనసున్న ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, అందరివాడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అలాంటి వ్యక్తికి అన్నివేళలా మాతోపాటు అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటూ మేము కూడా వారికి తోడుగా ఉంటామని ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ సమ్మయ్య గౌడ్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటికన్నె గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర కుమారస్వామి, కోశాధికారి కదిర రాజు, సభ్యులు గంధసిరి చిన్న మల్లయ్య,దొమ్మటి రాజు,కదిరి శీను,కోతి బాల జగన్ గౌడ్,నల మాస సందీప్, గంధసిరి వెంకటేష్, గంధసిరి మల్లేష్,వర్దిల్లి రాజు,చిర్ర ప్రభాకర్,అంబాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు

## - ఏఎంసి చైర్మన్ గంట

- ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది
  - గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్
- కల్వల టీజీ మోడల్ స్కూల్ విద్యార్థులకు 20వేల రూపాయల బహుమతులు బహుకరణ సమ్మి గౌడ్ ఫౌండేషన్









**కేసముద్రం వెలుతురు జనవరి 26:** కేసముద్రం మండలం కల్వల తెలంగాణ ఆదర్శ పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు..ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులు గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి,సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న పాల్గొన్నారు.. చైర్మన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు అని, కల్వల గ్రామానికి, కన్న తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు.. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదవండి మన గ్రామీణ ప్రాంత బిడ్డలం.. ఈ కల్వల అనే చిరుగ్రామం ఐన ఈ పాఠశాల లో మీ నుండి ఒక జిల్లా కలెక్టర్, IPS లాంటి ఉన్నతమైన పోలీసు అధికారులు, డాక్టర్లు,ఇంజనీర్లు అయ్యే విధంగా మీ లక్ష్యాలు పెట్టుకొని మీరు ఉన్నత స్థానంలోకి ఎదిగి ఒకరికి చేయి చాపే విధంగా ఉండకుండా మీరే ప్రజలకు ఉపయోగపడే విధంగా అత్యున్నత స్థానానికి మీరు ఎదిగి కొన్ని వేల మందికి అండగా నిలబడాలి అని అభిప్రాయపడ్డారు..నెల్సన్ మండేలా అన్నట్టు ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక్క విద్య కు మాత్రమే ఉందని మీరంతా బాబా సాహెబ్ అంబేద్కర్,నెల్సన్ మండేలా వారసులు కావాలని కోరారు..మీరు బాగా చదువుతారు అని ఈరోజు గెలుపొందిన విద్యార్థులకు నా సొంత ఖర్చులతో 20,000 రూపాయల తో షీల్డు తయారుచేసి మీకు బహుమతిగా అందచేయుచున్నాను అలాగే రాబోయే పదవ తరగతి పరీక్షలలో పదికి పది మార్కులు ఎంతమంది విద్యార్థులు తెచ్చుకుంటే అంతమంది కి వా ఒక్కొక్కరికి రూ,,10,116 చొప్పున తిరిగి బహుమతిగా అందచేస్తానని సభాముఖంగా తెలియజేసారు..కాబట్టి ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష పిచ్చయ్య గండి శీను ఎల్లగౌడ్ అశోక్ పెద్దగోని రవి, ఆటో యూనియన్ వారు,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు..

# కొయ్యలగూడెం లో జరిగిన రవితేజ అంత్యక్రియలు

- అమెరికా లో దుండగుల దాడిలో మరణించిన రవితేజ
- రవితేజ కుటుంబానికి తీరని శోకం
- రవితేజ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత మనోహర్ రెడ్డి



**వెలుతురు, చౌటుప్పల్, జనవరి 26:** ఇటీవల అమెరికాలో దుండగుల కాల్పుల్లో కొయ్యాడ రవితేజ మృతి చెందిన విషయం తెలిసిందే, కాగా రవితేజ స్వస్థలం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలో ఆదివారం నాడు అంత్యక్రియలు నిర్వహించారు, రవితేజ మరణించడం అత్యంత బాధాకరమంటూ గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో రవితేజ భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి పరామర్శించారు, అనంతరం ఆయన రవితేజ కుటుంబంకు బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు,

# స్వర్ణ కారు సంక్షేమ సంఘం సమావేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26** స్వర్ణకార సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.స్వర్ణకార సంఘం కమిటీ సమావేశం రామన్నపేట జిఆర ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి మరియు జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరా చారి గార్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. తమిళనాడు తరహాలో ఇక్కడ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి స్వర్ణకారుల ఆత్మహత్యలు నివారించాలి. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబం ఒక్కంటికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. స్వర్ణకారులకు 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి 272 జీవో అమలు సవరణ చేయాలి. ప్రభుత్వం వద్ద పెండింగులోఉన్న ఫైవ్ మేన్ కమిటీ రిపోర్ట్ ను యధాతథంగా అమలు చేయాలి. కార్పొరేట్ నగల షాపుల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు తక్షణ సహాయంగా 10 లక్షల రూపాయలు ఎలాంటి షరతులు లేకుండా పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేయాలి నిరుపేద స్వర్ణకార కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. స్వర్ణకారులు రసాయనిక పదార్థాలు వాడడం వలన ఆరోగ్యాలు కంటి చూపు దెబ్బతినచున్న సందర్భంగా ప్రతి స్వర్ణకారునికి ఆరు నెలలకు ఒకసారి ఉచిత పరీక్షలు చేయించి అనారోగ్యం బారిన పడకుండా చూడాలి, జిల్లా హెడ్ క్వార్టర్ భువనగిరిలో సంఘ కార్యాలయానికి ఎకరం స్థలం కేటాయించాలి స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరరాచారి. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరు సంతోష్ కుమార్ చారి. కోశాధికారి తంగెళ్లపల్లి గిరీధరాచారి. నాయకులు వెల్దుర్తి రఘునాథ్, చెల్లేటి గోవర్ధన చారి, కన్నెకంటి దాసోజు సంపూర్ణ చారి, చెల్లేటి పాండురంగ చారి, రవీంద్ర చారి, విఠలాచారి, సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

- అనంత చంద్ర శేఖర్ గౌడ్



**చండూర్ వెలుతురు జనవరి 26:** ఆదివారం రోజున ఉదయం ఇందిరాగాంధీ చౌరస్తా చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ అద్వర్యంలో జాతీయపథకాన్ని ఎగురవేసి గణతంత్ర వేడుకలు నిర్వహించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ.. సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం. అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు , కళ్మికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశం, మంచుకొండ సంజయ్,కొన్రెడ్డి యాదయ్య,సంకోకు బ్రహ్మం,రామ్మూర్తి,భూతరాజు వేణు,ముజ్జు,పున్న ధర్మేందేర్, బీమనపల్లి శేఖర్,సంకోజు బ్రాహ్మ0, గండూరి జనార్ధన్,కల్లెట్ల మారయ్య, ఇరిగి వెంకటేశం ఖాలీళ్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

- అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు
- పెరుమాల్ల ప్రమోద్ కుమార్



**మునుగోడు వెలుతురు జనవరి 26 :** 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగినది.ఈ సందర్భంగా పెరుమాల్ల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బాబా సాహెబ్ ఆశయాలను సాధించాలని కోరారు.గాదరి దశరథ,బొల్లు సైదులు,పెరుమాండ్ల ప్రణయ్,బెల్లపు బాల శివరాజ్, గోలి భాను,ముచ్చపోతుల భరత్, గాలి జీవన్,బెల్లపు ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కులస్తులు పాల్గొన్నారు.

# జేపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెలుతురు, చారకొండ, 26 జనవరి:** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు చారకొండ మండలం జేపల్లి గ్రామపంచాయతీ కార్యాల యం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి జి.మల్లేష్ యాదవ్ ము ఖ్యఅతిథిగా హాజరై జాతీయ పత కాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. మహనీయుడు డాక్టర్ బీ.ఆర్ అం బేద్కర్ దార్శనికత కారణంగా ప్ర పంచంలోనే అత్యుత్తమ రాజ్యాం గం మనకి లభించిందని అభిప్రాయ పడ్డారు. అలాంటి రాజ్యాంగంపై అందరూ అవగాహన పెంచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థ లు, యువకులు, గ్రామపంచాయ తీ సిబ్బంది పాల్గొన్నారు.

# వంశరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

- అధ్యక్షుడు శ్యామల సత్తయ్య, కోశాధికారి శ్యామల నాగరాజు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26** మండల కేంద్రంలో 76గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా జెండా ఆవిష్కరణలో వంశరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ అధ్యక్షుడు శ్యామల సత్తయ్య చేయడం జరిగింది.అనంతరం సంగం సొసైటీని ఉద్దేశించి కోశాధికారి శ్యామల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున రావలసిన అన్ని పథకాలను మండల సంఘంలో సభ్యుల కుటుంబాలు అన్ని గ్రామాలలోనుండి వారి వారి గ్రామపంచాయతీ పరిధిలో రాని వాళ్లకు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని మరియు మన సంఘంలో ఉన్న వాళ్ళు అన్ని రకాల అభివృద్ధి చెందుతూ ఆర్థికంగా, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రతి వంశరాజుడు పోటీ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్యామల సత్తయ్య,ఉపాధ్యక్షుడు బండారు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు రమేష్,కార్యదర్శి చిందం బిక్షం,కోశాధికారి నాగరాజు, సభ్యులు శంకరయ్య, మల్లయ్య,చిందం సత్తయ్య, బాలకృష్ణ, నవీన్, నాగమూర్తి, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ చైతన్య గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



**చిట్యాల వెలుతురు జనవరి 26:**
తాళ్ల వెల్లంల గ్రామంలోని నవయుగ చైతన్య గ్రంథాలయం లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొనవేళ గ్రంథాలయానికి తాజా మాజీ ఎంపీటీసీ గారు వడ్డేపల్లి లక్ష్మి పతి గారు 30 వేల పైచిలుకు బుక్స్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కొరకు పోటీ తత్వం పెరగడం కొరకు గ్రామంలో యువత మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరుతూ అతని సొంత ఖర్చులతో బుక్స్ అందజేయడం జరిగింది మరియు ఏర్పుల వినోద్ కుమార్ 8వేల పైచిలుకు విజేత కాంపిటీషన్ బుక్స్ జనరల్ నాలెడ్జ్ బుక్స్ అందించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో పజ్జూరి అజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన బుక్స్ ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాధగోని బిక్షపతి, జనగాం రవి తాజా మాజీ సర్పంచ్, జనగాం నరసింహ మాజీ ఎంపిటిసి, యుపిఎస్ హెడ్మాస్టర్ చెన్నయ్య సార్, గట్టోజు శ్రీనివాస్ ,నక్క కృష్ణ, జనగ0 నరసింహ ఆర్.ఎం.పి, గంజి సుధాకర్ చిక్లమెట్ల సైదులు ,ఏడుకొండ నరసింహ, గట్టుజు గిరిబాబు, నకరికంటి నాగేష్, గోపగోని స్వామి, బత్తుల అనిల్, వీరమల్ల మనోజ్, నల్లవెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ మండల నాయకులు కొంపల్లి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో గంగోరిగూడెం పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బాక్సెస్ గిఫ్టుల పంపిణీ



**మునుగోడు వెలుతురు జనవరి 26:**
మండల కేంద్రంలోని గంగోరిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బిఆర్ఎస్ మండల నాయకుడు కొంపెల్లి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్. బాక్సస్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ పానగంటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి గ్రామంలోని అందరూ సహకరించాలని గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులని మన యొక్క పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యార్థుల్లో దేశభక్తికి సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే విధంగా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు కు ఎగ్జామ్ ప్యాడ్స్ బాక్సెస్ గిఫ్టుల ని పంపిణీ చేశారు.కిరణ్ లాగానే గ్రామంలోని యువత ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషనభగీరథ ఏఈ మని దీప్ ,గ్రామ సెక్రటరీ బి శ్రీనివాస్ ,పులిపాల్పుల సెక్రెటరీ. సిహెచ్ రమేష్ ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, వార్డ్ సభ్యులు అంగన్ వాడి టీచర్ మంజుల. బిఎల్ఓ బలవతి . బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగోని సైదులు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గోపాగోని దిలీప్. గొపగొని అమరేందర్. గోపాగోని పాపయ్య.మర్రి మధు,పగిల్ల కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాల్ రాజ్ గౌడ్

**వెలుతురు, యాదాద్రి భువనగిరి, జనవరి 26:**



యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర కు రాష్ట్ర కల్లు గీత సహకార సంఘాల సమితి కన్వీనర్ నాగెల్లి బాల్ రాజ్ గౌడ్ డీసీపీ కార్యాలయం లో కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు, డీసీపీ రాజేష్ చంద్ర విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేసే అధికారిగా పేరు ప్రఖ్యాతులు పొందారని బాల్ రాజ్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు , డీసీపీ రాజేష్ చంద్ర ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని మనసారా భగవంతుని కోరుకుంటున్నట్లుగా బాల్ రాజ్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేష్ చంద్ర ను కలిసిన వారిలో బాల్ రాజ్ గౌడ్ వెంట సప్పిడి సంజీవ్ రెడ్డి ఉన్నారు.

## జాతీయ పతాకావిష్కరణ చేసిన కాంగ్రెస్ నాయకులు



**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 26:**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ బస్టాండ్ వద్ద నాయకులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రజలకు అందరికీ 76 గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవ న్నగారి శేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి అనిల్ కుమార్, ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు మన్నె శ్రీనివాస్, పాండు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రమ్, కొల్చారం గ్రామ శాఖ నాయకులు చింతల బాలరాజు, శ్రీశైలం, చిన్న గణపురం పిఏసిఎస్ చైర్మన్ మంద నాగయ్య, కిష్టాపూర్ చిన్న గన్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమేష్, ప్రభాకర్, సత్యం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 26:**
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి జనగాం ప్రీమియర్ లీగ్ సీజన్ 2 కబడ్డీ పోటీలు నిర్వహించారు.అందులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని క్రీడలతో స్నేహబంధం ఏర్పడుతుందని అన్నారు. అదేవిధంగా యువత క్రీడల్లో రాణించాలని కోరారు. కబడ్డీ పోటీల్లో పాల్గొనీ విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి వెంకం భావితండ, ద్వితీయ బహుమతి మర్రిబాయి తండా, తృతీయ బహుమతి జనగాం జట్లు విజేతలుగా నిలిచాయి .విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నగదు తో పాటు షీల్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ క్యామ మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నరసింహ, జనగాం





ప్రీమియర్ లీగ్ అధ్యక్షులు బైకని సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్, నారాయణపూర్ మండలం బిఆర్ఎస్ యువజన ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్,మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య,నాయకులు గడ్డం ముత్యాలు,మాజీ వార్డు సభ్యులు బెల్లంకొండ నర్సింహ,మంచాల బాలరాజు, తండా యాదయ్య, సాయికుమార్, చుక్క కళ్యాణ్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘానికి అన్ని విధాలుగా సహకరిస్తా

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**వెలుతురు, యాదగిరిగుట్ట, ( జనవరి 26 )**
వడ్డెర సంఘం బలోపేతానికి తన వంతుగా పూర్తిస్థాయిలో సహకరిస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో వడ్డెర సంఘం ప్రతినిధులతో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెర కులస్తులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందేలా కృషి చేస్తామని అన్నారు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పూర్తిస్థాయిలో వడ్డెర సామాజిక వర్గానికి అందిస్తామని అన్నారు ఎల్లప్పుడూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటామని వారికి అన్నివేళలా అండగా నిలుస్తామని ఆయన ప్రకటించారు ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ సంఘానికి అండగా నిలుస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు తమ కులస్తులకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు తమ వడ్డెర సంఘం కులస్తులు సమాజంలో అన్ని రంగాలలో బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య తో పాటు పట్టణ అధ్యక్షులు జిల్లా గౌరవ అధ్యక్షులు గండ్ల వెంకటయ్య ఆలకుంట్ల శీను మండల అధ్యక్షులు దండ్ల బాల నరసింహ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు బోదాస్ మహేష్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు దండ్ల భానుచందర్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మల్లయ్య మహేష్ వల్లపు నరేష్ మహేష్ నరేష్ నాగేష్ స్వామి పోశయ్య లతో పాటుగా ప్రత్యేక అతిధులుగా మున్సిపల్ చైర్మన్ సుధా ఎమేందర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు బంధారపు భిక్షపతి మండలాధ్యక్షులు కానుగు బాలరాజ్ యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన ఫలాలు అందరికి అందాలి -దేశం అగ్రగామిగా నిలవాలి

- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్

**భద్రాచలం వెలుతురు జనవరి 26:**
భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ "ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది.మన రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి, మౌలిక హక్కులను కాపాడుకుంటూ, ప్రాథమిక విధులను



నిర్వర్తిస్తూ, దేశం అభివృద్ధి సాధించి అగ్రగామిగా నిలపాలని" ఆయన అన్నారు.ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథులుగా హాజరైన శ్రీ రామకృష్ణ సమితి భద్రాచలం అధ్యక్షురాలు మువ్వా దమయంతి మరియు టీజీవో అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కామేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఏ సిబ్బంది పాషా, మారుతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని, దేశ సేవలో తమ బాధ్యతను గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులర్పించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు







**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 26:**
మండల వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ గౌస్, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణవేణి, గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ సెక్రటరీ అంజయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. సంఘమిత్ర యువజన సంఘం, ముదిరాజ్ సంఘం ప్రాంగణంలో ఆయా సంఘాలు నాయకులు పతాకావిష్కరణ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గణతంత్ర భారత నినాదాలు చేస్తూ గ్రామంలో వివిధ కార్యాలయాల ఆవరణలో నిర్వహించిన ప్రతాకావిష్కరణ కార్యక్రమానికి హాజరై జాతీయ గీతాలాపన చేశారు. గ్రామంలోని ఒకటో నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు పథకావిష్కరణకు హాజరైన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ ప్రభాకర్, ఏపీవో మహిపాల్ రెడ్డి, నాయకులు కరెంటు రాజా గౌడ్, వడ్ల ప్రభాకర్, చిన్న రాములు, చెన్నయ్య, కృష్ణ, దేవన్న గారి శేఖర్, మహేశ్వర్ రెడ్డి, బాలరాజు, సంగమేశ్వర్, రాజేందర్ గౌడ్, భాస్కర్ యువజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


## ఇస్లామీయా అక్బర్ ఉల్ ఉలూమ్ మద్రాసా లో ఘనంగా రిపబ్లిక్ డే..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 26**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణము కరీంనగర్ కాలనీలో గల ఇస్లామీయా అక్బర్ -ఉల్ -ఉలూమ్ మద్రాసా యందు 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్రాసా అధ్యక్షులు సయ్యద్ మంజూర్ హుసేన్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మద్రసా విద్యార్థులు నాత్ షరీఫ్, మరియు 76వ గణతంత్ర దినోత్సవ అంశంపై ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమములో మద్రాసా కార్యవర్గ సభ్యులైన ముఫ్తి నజీర్ అహ్మద్ సహాబ్ హస్సామి, మహమ్మద్ అఫ్సర్ ,హాఫెజ్ అబ్దుల్ మాజిద్,సయ్యద్ మొహసిన్, సయ్యద్ జఫర్ హుసేన్ సహాబ్ ( పప్పు భాయ్ ), మహమ్మద్ సల్లాఉద్దీన్ సహాబ్, మద్రాస్సా కు చెందిన బోధకులు, కాలొనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సాక్షిగా ప్రజా పాలన పథకాల అమలు

**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 26:**
ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన పథకాలను అమలు పరుస్తూ ఆదివారం నాలుగు పథకాల లబ్ధిదారులకు అధికారులు ప్రొసీడింగ్ కాఫీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ గఫర్ మియా అధ్యక్షత వహించగా, మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా







లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాఫీలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో 69 మందికి నూతన రేషన్ కార్డులు, 85 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 84 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 348 మందికి రైతు భరోసా పథకాలు మంజూరు అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ సూచనలను పాటిస్తూ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తల సమిష్టి కృషితో ఈ నాలుగు పథకాల అమలుకు ఆదివారం నాంది పలికామన్నారు. రేవంత్ రెడ్డి పథకాలు ప్రకటించింది మొదలు బి ఆర్ ఎస్ నాయకులు అనేక అవాకులు, చివాకులు పేలుతూ అడుగడుగునా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేశారన్నారు. వారు గడిచిన పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చింది లేదని విమర్శించారు. నేడు టిఆర్ఎస్ పార్టీ అవాంతరాలకు ఎదురీదుతూ గణతంత్ర దినోత్సవం సాక్షిగా తెలంగాణలో నాలుగు పథకాలను అమలుపరచామన్నారు. వీటితో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మారెల్లి అనిల్ కుమార్, శేఖర్ రెడ్డి, మన్నె రాములు, చంద్రశేఖర్ రెడ్డి, మోతి పాండు, గాజపోయిన అశోక్, లక్ష్మయ్య, అధికారులు డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఏవో శ్వేతాకుమారి, ఆర్ఐ ప్రభాకర్, ఏపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

# టిఎన్జిఓ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని టిఎన్జిఓ భవన్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విశ్రాంతి ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సంఘ అధ్యక్షులు గడ్డం జనార్దన్ మాట్లాడుతు మనకు రావలసిన 5 డి.ఏలు, ఇహెచ్ఎస్ తోందరగా విడుదల చేయాలని, సంఘ భవనం కేటాయించాలని కోరారు. దీనికి ప్రభుత్వం తగిన రీతిలో స్పందన ఉంటుంది అని ఆశభావం వ్యక్తపర్చుడం జరిగింది. అనంతరం సంగమేశ్వర్ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతు సంఘ సభ్యులకు వారు అడిగిన సందేహలకు సమాధానం ఇస్తు ఈ సంవత్సరం మనమందరం సంఘ సభ్యత్వం తీసుకోవాలని, సంఘ పటిష్టతను కాపాడలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బస్వరాజు, కోశాధికారి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు ఆజీం, జి. చంద్ర శేఖర్, మల్లేషం, మహబూబ్ గౌరి, రాచయ్య, శంకర్ జోషి, రాంమోహన్, అబ్దుల్ వాహిద్, మొగులయ్య గారు, జనార్దన్ గారు, బస్ లింగయ్య, సయ్యద్ ఖురుషి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- తీవర్ణపతాకం ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్



**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:**
76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జహిరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు కండెం సుజాత, శేఖర్, శంకర్ పటేల్,అఖీల్ అహ్మద్, జాఫార్, కాంగ్రెస్ నాయకులు ఉగ్గేల్లి రాములు, ఖాజా మీయ, గౌస్ భాయ్, నాయిం భాయ్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహిరాబాద్ వెలుతురు జనవరి 26:**
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు జాతిపిత మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మూడు రంగుల జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సంధర్బంగా వారు నియోజకవర్గం ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రం. రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఐఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**



నారాయణఖేడ్ మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంద ర్భంగా నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మరియు 12వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చిరాగ్ పల్లి గ్రామంలో 4 సంక్షేమ పథకాలు షురూ...

- ముఖ్య అతిథిగా హాజరైన దాసరి హరి చందన, ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి
- అధ్యక్ష వహించిన రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి..





**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:**
76వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా పేదలకు 4 పథకాలను తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజలకు ఇస్తున్న బహుమతిగా రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి దాసరి హరి చందన అభివర్ణించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గణతంత్ర దినోత్సవం సందర్బంగా నాలుగు పథకాల ప్రారంభం సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై అర్హులకు సంక్షేమ పథకాల ఉత్తర్వులను అందజేచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5,6 సంవత్సరాలుగా ప్రజల నుండి రేషన్ కార్డుల కోసం, ఇళ్ల కోసం దరఖాస్తులు చేయడం జరుగుతోందని అన్నారు. ప్రస్తుతం అర్హులైన వారికందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అందించడం జరుగుతుందని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకపోతే ఇక్కడి కౌంటర్ల లో దరఖాస్తు చేయాలని అన్నారు. గ్రామ సభలు నిరంతరం జరిగితుంటాయని, వాటిలో సైతం అర్హులైన వారు దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. అనంతరం సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.

వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని.. రేపటి నుండి రైతుల ఖాతాలో ఈ నగదు జమ అవుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో ఏడాదికి 12 వేల రూపాయలు సాయం అందిస్తుందని తెలిపారు.. అదేవిధంగా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.. ఈ జాబితాలో పేరు లేని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని.. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపిడిఓ, అగ్రికల్చర్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సోసైటి చైర్మన్లు, మాజీ సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో చంద్రశేఖర్ ఆచార్యకు పురస్కారం



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**
నారాయణఖేడ్ ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ 60 సార్లు పైగా రక్తదానం చేసి అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి వేలాది మందితో రక్తదానం చేయించిన హిందీ భాష ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్యకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణఖేడ్ తహసిల్దార్ గ్రౌండ్లో నిర్వహించిన సంబరాలలో ఉత్తమ సామాజిక సేవ అవార్డును జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి కరకములచే బహుమతి ప్రధానం చేశారు . గత 15 సంవత్సరాలుగా వివిధ స్వచ్ఛంద సంస్థలు యూత్ ఫర్ సేవ , సేవోద్గం ఫౌండేషన్, డిగ్నిటీ డ్రైవ్ తదితర సంస్థల సహకారంతో స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్ ఇంగ్లీష్ డిక్షనరీలు ఇప్పించారు. ఎవ్వరూ లేని అనాథ చిన్నారి పూజారి అలేఖ్యకు కల్హేరు లో 2 లక్షల రూపాయలతో శ్రీలక్ష్మి నిలయం నిర్మాణం చేయించి 200 లకు పైగా అనాథ కుటుంబాలకు నెలకు సరిపడే నిత్యావసర వస్తువులను ఇప్పించారు. అదేవిదంగా 10 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్స్ ను అందజేశారు. వికలాంగుల విద్యార్థులకు 20 వీల్ చైర్స్ ఇప్పించారు. నారాయణ ఖేడ్ ప్రభుత్వ వైద్యశాలలో గతంలో ప్రతి ఆదివారం చొప్పున 50 వారాలు అల్పాహారంను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ ఖేడ్ అధ్యక్షునిగా 2018 ఒక్క సంవత్సరంలో 650 పైగా సామాజిక సేవలతో ఉత్తమ లైన్స్ క్లబ్ అవార్డును అందుకున్నారు. 50 పైగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 500 మందికి బోధన్ లయన్స్ వైద్యాశాలలో ఉచిత కంటి క్యాట్రాగ్ ఆపరేషన్లు చేయించారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల పెంపకం మరియు విత్తన బంతులు ( సీడ్ బాల్స్ )చేయించి అడువులలో వేయించారు. 2011 నుండి ర్యాకల్ పాఠశాలలో పనిచేస్తూ వాటర్ ఫిల్టర్ .. క్రీడా సామగ్రి నోట్ బుక్స్ బ్యాగ్ ల వితరణ తో పాటు పేయింటిగ్ వేయించారు.. ఈ రకమైన సామాజిక సేవలు చేసిన చంద్రశేఖర్ ఆచార్యులను డివిజన్ స్థాయి ఉత్తమ సామాజిక సేవ పురస్కారం అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తూప్రాన్ వెలుతురు జనవరి,26:**
తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుష్మా హాస్పిటల్ ఆవరణలో తూప్రాన్ లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మువ్వన్నెల మూడు రంగుల జండా ను ఆవిష్కరించగా రెపరెపలాడింది. ఈ సందర్భంగా చార్టర్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయులను స్మరిస్తూ నేటి నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ను అమలు చేసిన శుభదినం అని అన్నారు. అనంతరం చార్టర్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ సుష్మా హాస్పిటల్ లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మా దేవి, లయన్ డాక్టర్ జానకిరామ్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, గాంగం శ్రీనివాస్ గుప్త, డెకరేషన్ వెంకటేష్, ఆశాజ్యోతి పచ్చిమట్ల మల్లేష్ గౌడ్, నాయకులు రామునిగారి చిన్న నాగరాజుగౌడ్, తుమ్మేట శ్రీనివాస్ యాదవ్, పాంబండ మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, చిన్నింగి మల్లిఖార్జున్ గౌడ్, జీడిపల్లి బాలయ్య శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ ప్రిన్స్ పాల్ మల్లేశం, లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు

**అమరావతి,జనవరి26( వెలుతురు):**
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

# ఎముకలు కొరికే చలిలో శివ పూజలు



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**
ఎముకలు కొరికే చలిలో నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో శివమాల పూజా కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని చారిత్రాత్మక కాశీనాథ్ ఆలయంలో స్వాములు ఉదయమే నాలుగు గంటల నిద్రలేచి చన్నీటి స్థానాలు ఆచరించి ఆలయంలో కొలువుదీరిన శంకరునికి రుద్రాభిషేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కాగా ఇట్టి శివమాల దీక్షలు ఫిబ్రవరి 26 శివరాత్రి వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా గురుస్వాములు నాగిశెట్టి, శ్యామ్ రావు, సుభాష్ శివలు మాట్లాడుతూ ఫిబ్రవరి 9వ తారీకు చారిత్రాత్మక కాశీనాథ్ ఆలయంలో నిర్వహించనున్న మహా పడిపూజ కార్యక్రమానికి స్వాములు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జాతీయగీతం ఆలపించిన శివ స్వాములు



**వెలుతురు నారాయణఖే జనవరి 26 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం లో జనవరి 26 పబ్లిక్ డే సందర్భంగా శివ స్వాములు కాశీనాథ్ టెంపుల్ లో ఆదివారం ఉదయం జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా గురు స్వాములు నాగిశెట్టి, శ్యామ్ రావు,సుభాష్ గురువులు మాట్లాడుతూ భారతదేశాన్ని నడిపించడానికి ఒక సెటప్ గైడ్ లైన్స్ భారత రాజ్యాంగం ఆమోదించుకున్న దినోత్సవంగా భారత పౌరులందరూ ఆ గైడ్ లైన్స్ పాటించి మంచి బారత పౌరులుగా తయారు కావాలని కోరారు. దేశం నాకు ఏమిచ్చింది అనేదానికంటే దేశానికి మనమేమి ఇచ్చామనే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో కాశీనాథ్ ఆలయ శివ స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**



నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. గణతంత్ర దినోత్సవం పురస్కరించు కొని పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం పేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ జాతీయ జెండాను ఎగురవేశారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు శ్రవణ్ కుమార్.. కృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్. నాయకులు బుగుడాల కృష్ణ. సాయిలు రాజు పటేల్ సురేష్ ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్రీడల వల్ల మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తుంది

- తూప్రాన్ శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ జానకిరామ్



**తూప్రాన్, వెలుతురు జనవరి, 26:**
క్రీడల వల్ల మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తుందనీ శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ అన్నారు. తూప్రాన్ శ్రీ సరస్వతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ జానకిరామ్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ క్రీడల వల్ల పోటీ తత్వం పెరిగి ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానంలో నిలుస్తారని తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో మొత్తం 14 టీం లు పాల్గొనగా అందులో 10 బాల, 4 తరుణ టీమ్ లు ఉన్నాయన్నారు. బాల టీమ్ లో చంద్రశేఖర్ అజాద్ టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. ద్వితీయ స్థానంలో రాణాప్రతాప్ టీమ్ గెలుపొంది బహుమతులు అందుకున్నారు. తరుణ టీమ్ లో అల్లూరి సీతారామరాజు టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. ద్వితీయ స్థానంలో రాము టీమ్ గెలిచి బహుమతులు అందుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన అనంతరం భారతమాత పూజతో కార్యక్రమం ముగించారు. చివరగా క్రీడాకారులకు అరటి పండ్లు, క్యాడ్ బరిస్ చాకో బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి విద్యాలయం అధినేత స్వర్గం వెంకట నారాయణ, ట్రస్ట్ కోశాధికారి ఏపురి రాజు బయ్యా, టాటా కాఫీ శ్రీనివాస్, మధు, నివేదన్, పెద్దిగారి రాంచంద్రం గుప్త, కంచరి వెంకటేశం, తాటి వెంకటేష్, తాటి విఠల్, బొడ్డు శ్రీహరి, వెంకటేష్ గౌడ్, టి.వి.5 రిపోర్టర్ జీ.భాస్కర్ గౌడ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్ వెలుతురు జనవరి 26:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.ఆర్.ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, బీరంగూడ గుట్ట కమాన్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ గౌ శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్.

## పటాన్ చెరు కాంగ్రెస్ వివాదం పై టీపీసీసీ ఆధ్వర్యంలో జరిగిన ఘటన పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నా కమిటీ సభ్యులు



**పటాన్ చెరు వెలుతురు జనవరి 26:**
పటాన్ చెరు కాంగ్రెస్ వివాదం పై టీపీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి గారితో పాటు డీసీసీ ప్రెసిడెంట్, TGIIC ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ఆదివారం రోజున అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారిని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను జరిగిన ఘటన పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# తూప్రాన్ బైబిల్ కాలేజి లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ జానకిరామ్
- సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ గారిని ఘనంగా సన్మానించి సత్కరించిన ఫాస్టర్ సాల్మన్ రాజు




**తూప్రాన్, వెలుతురు జనవరి, 26.**
ప్రపంచంలోనే ప్రముఖ యూనివర్శిటీ అయిన తాయిలాజికల్ రిసెర్చ్ యూనివర్శిటీ చాన్సలర్ చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ అత్యంత అరుదైన గౌరవ డాక్టరేట్ పట్టా అందుకోవడం విశేషం అని బైబిల్ కాలేజి డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ సాల్మన్ రాజు అన్నారు. తూప్రాన్ బైబిల్ కాలేజి లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జానకిరామ్ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ గారిని బైబిల్ కాలేజి డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ సాల్మన్ రాజు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ తూప్రాన్ ముద్దు బిడ్డ అందరివాడు మన జానకిరామ్ అన్న గారు అందించిన సేవలకు గుర్తింపుగా లభించిన డాక్టరేట్ ను నిజంగా అర్హుడైన విశిష్టమైన వ్యక్తి డాక్టర్ జానకిరామ్ అని వారి సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారత దేశంలోనీ వివిధ రాష్ట్రాల నుండి ఉన్నత విద్యను అభ్యసించడానికి తూప్రాన్ లోని బైబిల్ కాలేజి కి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు ముందుగా రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. నేడు ఎంతో సుదినం నేను నా జీవితంలో మరువలేనిది మధురానుభూతి గా ఒక తీపి గుర్తుగా మీ ఆదరణ, ఆప్యాయత, అనురాగం జీవితాంతం గుర్తుండి పోతుందన్నారు. మున్ముందు భాద్యతగా కార్యోన్ముఖునిగా మరిన్ని సేవలు అందించాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళతామని తెలిపారు. ఇలాటి గుర్తింపు రావడం, సమాజంలో మరింత గౌరవం పెరిగి ఉన్నత శిఖరాలు అధిరోహించిన తృప్తి ఇక్కడే లభించడంతో చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సాల్మన్ రాజు తోపాటు కాలేజి ప్రిన్స్ పాల్ లియాంగ్ కామేయ్, ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చి డైరెక్టర్ సంధ్య సాల్మన్ రాజు, జోహానన్, జెస్సికా, టి.వి.5 జర్నలిస్ట్ గైనిభైటి భాస్కర్ గౌడ్ కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు .

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- పటిష్టమైన రాజ్యాంగ రచనతోనే దేశానికి ప్రత్యేక గుర్తింపు..
- కాంగ్రెస్ నాయకులు జి శుక్లవర్ధన్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:**
ఆదివారం నాడు దేశ 76 వ గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పట్టణ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి అంబెద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి దేశ జాతీయ జెండాను ఎగురవేసి నియోజకవర్గ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు సమన్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రాథమిక హక్కులు, విధులు కల్పించడం కోసం దేశ స్వాతంత్రం అనంతరం 7 గురు సభ్యులతో కలిసి రాజ్యాంగ రచన కమిటీ నియమించారని, దానికి అధ్యక్షుడిగా డా బాబా సాహబ్ అంబెద్కర్ ని ఎంపిక చేసి అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత కోసం రాజ్యాంగంలో అవకాశం కల్పిచాలని సూచనలు ఉండటంతో ప్రపంచంలోని 44 దేశాల రాజ్యాంగలను క్షుణ్ణంగా అధ్యాయం చేసి అమెరికా దేశం నుంచి ప్రాథమిక హక్కులు, బ్రిటన్ నుండి ప్రాథమిక విధులు, అదేశిక సూత్రాలను ఐర్లాండ్ దేశం నుంచి, పార్లమెంటు వ్యవస్థను జర్మనీ నుంచి స్వీకరించి అత్యున్నతమైన అంశాలను రాజ్యాంగంలో పొందుపర్చి 395 నిబంధనలు, 7 ప్రాథమిక హక్కులు, 10 ప్రాథమిక విదులతో 2 సం రాలు 11 నెలలు 18 రోజుల్లో రాజ్యాంగన్ని రచించి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంతో దేశ ప్రజలకు తిరుగులేని ఆయుధాన్ని ఇచ్చారని అదే రోజు దేశ గణతంత్ర దినోత్సవం అని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన దేశం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జమిల్, సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇనాయత్, మొహమ్మద్ ఆయుబ్, మొయిజుద్దీన్ లష్కరి, బర్కత్ అలీ, గొంకటి శ్రీధర్ రెడ్డి, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం (స్పోర్ట్స్ ఫెస్ట్) సంబరాలు



**బొల్లారం వెలుతురు జనవరి 26:**
రిపబ్లిక్ డే సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో కేవిఆర్ పాఠశాల , శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకులు కొత్వాల్ హరి కృష్ణా రెడ్డి మరియు కొత్వాల్ స్పందన రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం (స్పోర్ట్స్ ఫెస్ట్) కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాల్లో పాల్గొని గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు, విద్యార్థుల తల్లితండ్రులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు పాఠశాల కరెస్పాండంట్ లు, స్థానిక నాయకులు, మీడియా ప్రతినిధుల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకులు కొత్వాల్ హరి కృష్ణా రెడ్డి,కొత్వాల్ స్పందన రెడ్డి మాట్లాడుతూ ప్రతియొక్కరు క్రీడాల్లో పాల్గొనాలని అన్నారు. శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడోత్సవం (స్పోర్ట్స్ ఫెస్ట్) లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతియొక్కరికి ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమం ఘనంగా జరుపుకోవడంలో పాత్ర వహించిన పాఠశాల సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండ్ల మహేందర్ రెడ్డి,కే. ఆనంద్ కృష్ణ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి,సుమతి, పవిత్ర,లోకనాదం, సింహాచలం,డి.కిషోర్,డి. శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్,విద్యార్థుల తల్లితండ్రులు, శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, కేవిఆర్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సృజన లక్ష్మీ కాలనీ లో జాతీయ జెండా ఆవిష్కరణ

- కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన సొసైటీ భవనాన్ని ప్రారంభించిన కాట దంపతులు



**అమీన్ పూర్ వెలుతురు జనవరి 26:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సృజన లక్ష్మీ కాలనీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కాలనీ సొసైటీ భవనము ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేసి, కాలనీ కమాన్ శంకుస్థాపన చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

## పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్షం చేసిందెవరు.. రేవంత్ కు హరీశ్ రావు సవాల్

(మొదటి పేజీ తరువాయి..)
ప్రమాణం చేద్దాం?, నేను రెడీ, నువ్వు వస్తావా రేవంత్ రెడ్డి ? సవాల్ విసిరారు.రేవంత్ మాటల్లో నిజాయితీ లేదని అన్నారు. మహబూబ్ నగర్ కు అన్యాయం చేసింది తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలే అని ఆరోపించారు.పదేళ్ల టీడీపీ పాలనలో, మరో పదేళ్ల కాంగ్రెస్ పాలనలో.. కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్ లో ఉంచి కేవలం 26 వేల ఎకరాలకే సాగునీరందించారని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఎకరాలకు పైగా నీరు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ బంద్ అయ్యిందని అన్నారు. కడంగలో ప్రశ్నించినందుకు రైతులకు బేడీలు వేయించారు మండిపడ్డారు.నవంబర్ 30 నాడు మహబూబ్‌నగర్‌లో రేవంత్ రూ.2750 కోట్లకు రుణమాఫీ చెక్కు ఇస్తే ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదు%% ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకి విలువ లేదా? రేవంత్ ఇచ్చిన చెక్కే బౌన్స్ అయితే సీఎం కుర్చీకి విలువ లేనట్లే అని విమర్శించారు.రేవంత్ రెడ్డి వచ్చినంక దరఖాస్తులే.. దరఖాస్తులు. ఏడాది కిందట ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు మొదలుపెట్టారు.. ఆ తర్వాత కులగణన దరఖాస్తులు అన్నారు.. ఇప్పుడు గ్రామసభల్లో కూడా దరఖాస్తులు పెట్టించిండు. ఏది చేసిన అప్లై.. అప్లై.. తప్ప నో రిప్లై అన్నట్లుగా అయిపోయిందంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఆనాడు కేసీఆర్ హయాంలో ఏ దరఖాస్తులు లేకుండానే సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. 11 విడతల్లో రూ.73 వేల కోట్ల నగదును కేసీఆర్.. రైతు బంధు పథకం కింద అందజేశారన్నారు. 13 లక్షల మందికి రూ.లక్ష చొప్పున కళ్యాణ లక్ష్మీ ఇచ్చామని చెప్పారు. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని గుర్తు చేశారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడు తప్పా రేవంత్ రెడ్డికి పాలన చాత కాదని మండిపడ్డారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలోజాతీయ జెండా ఆవిష్కరించిన చిందం నరసయ్య...

- చత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ...



**కరీంనగర్ వెలుతురు జనవరి 26:**



కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సారథ్యంలో దేశానికి గొప్పనైన రాజ్యాంగం అందిందన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుని, జెండా ప్రాంగణం వద్ద దేశం కోసం వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు, హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భావితరాలకు కాలనీలోని జెండా ప్రాంగణం స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ఫ్రీడమ్ ఫైటర్స్, మహనీయుల చిత్రాలు, విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి వేడుకల్లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ,సుధాకర్ రెడ్డి , ముత్యాల శంకర్ శర్మ , మృత్యుంజయం, బైరి లక్ష్మయ్య, రాజిరెడ్డి, మృత్యుంజయం, బండి మొగిలి, అనంతరెడ్డి, నారాయణ, చిందం అంజి, బొంతల రాణి , శోభ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**కరీంనగర్ వెలుతురు జనవరి 26:**

మాధవ సేవా సమితి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ పట్టణంలోని కేశవ నిలయం ఆర్ఎస్ఎస్ సంఘ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధవ సేవా సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలకులు నిరంజనా చారి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, భారత రాజ్యాంగ విశిష్టత గురించి మాట్లాడారు. ఇట్టి గణతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ సహ సంఘ చాలకులు డాక్టర్ చక్రవర్తి రమణాచారి, నగర సంఘ చాలకులు శ్రీనివాసరెడ్డి, విభాగ కార్యకారిణి సభ్యులు మల్లోజుల కిషన్ జి , పుర ప్రముఖులు పాల్గొన్నారు.ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల, ప్రాంత సొసైటీ ప్రముఖ మోహన్ రావు, విభాగ ప్రచారక్ భాను చందర్, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ ,సభ్యులు , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఔనత్యాన్ని చాటాల్సిన బాధ్యత యువతపై ఉంది.

- నగునూరు మహిళా డిగ్రీ కళాశాల సూపరింటెండెంట్ సురేష్...





**కరీంనగర్ వెలుతురు జనవరి 26:**

మై భారత్, యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున శ్రీ వివేకానంద యువజన ఉత్సవాలు,గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగునూరులోని మహిళా డిగ్రీ కళాశాల రెసిడెన్షియల్ విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. . ఈ సందర్భంగా కళాశాల సూపరిండెండెంట్ సురేష్ మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. వివేకానంద స్ఫూర్తిని యువత కొనసాగించాల్సిన అవసరం ఉందని, దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాల్సిన బాధ్యత యువతపై నే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాలతి,యువశక్తి యూత్ సభ్యులు తొర్తి శ్రీనివాస్,అధ్యాపక బృందం,విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన జెడ్పీ సీఈవో ఎల్లయ్య..

- సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి ఇమాంపూర్ ఏంపిక : ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**మెదక్ జిల్లా వెలుతురు జనవరి 26:** ఆదివారం మెదక్ మండలం బాలనగర్ గ్రామపంచాయతీ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లాంఛనంగా జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ



సందర్భంగా జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆర్డీవో జయచంద్ర రెడ్డి లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి ఇమాంపూర్ గ్రామం ఎంపిక కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆహర్నిశలు పనిచేస్తుందని నూతనంగా ప్రారంభించిన నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాద్, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీకాంత్ , పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఏవో గంగుమల్లు, ఆర్ఐ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జిన్న భగవాన్ రెడ్డి, తూప్రాన్ మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శీల యాదగిరి, స్వామి, సుదర్శన్, యాదగిరి, అల్లాడి రాములు, స్వామి, యాదగిరి, బక్క నవీన్, బక్క స్వామి, నాగరాజ్, సుధాకర్, భూలింగం, వెంకటయ్య, ప్రదీప్, ముత్యాలు, శ్రీను, కృష్ణ, ప్రతాప్, రాములు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో చురుగ్గా పాల్గొని లబ్ధిదారుల ఎంపికలో సమర్థంగా అర్హుల ఎంపికలు చేపట్టినందుకుగాను జడ్పీ సీఈఓ ఎల్లయ్య గ్రామ కార్యదర్శిని అభినందించి సన్మానించారు



# ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గొప్ప రాజ్యాంగం

- జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
- ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 26:**

ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గొప్ప రాజ్యాంగాన్ని అమలు



చేస్తున్నటువంటి ఈ గణతంత్ర దినోత్సవాన్ని దేశ ప్రజలతో పాటు జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఆదివారం ఎమ్మెల్ క్యాంప్ జిల్లా పార్టీ కార్ యాలయం గాంధీ చౌక్ అంబేద్కర్ చౌక్ లో ఎంపీ జీ నగేష్ గారితో పార్టీ







నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఒక సంతోషకరమైన వాతావరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగాన్ని అమలు చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా సంతోష వాతావరణంలో జరుపుకునే గొప్ప పండుగ అన్నారు. ప్రపంచ దేశాలలో ఏ దేశంలో కూడా ఇంత గొప్ప రాజ్యాంగం లేదన్నారు. ఎన్నో కులాలు ఎన్నో మతాలు ఒక విభిన్న కరమైనటువంటి పరిస్థితులలో ఆరోజు రచించింది అటువంటి రాజ్యాంగం ఇంత గొప్పగా ఉంటుందని ప్రపంచంలో ఎవరు కూడా ఊహించలేదన్నారు. ఈ భూమి ఉన్నంతకాలం సుఖ సంతోషాలు ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లాలా మున్న. విజయ్ జోగు రవి. ఆకుల ప్రవీణ్. అశోక్ రెడ్డి ముకుందరావు భీమ్చంద్ రెడ్డి రాకేష్ ధోని జ్యోతి సునంద చిలుకూరు జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను తాము నిలబెట్టుకున్నామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని రీతిలో ఉద్యోగాలు ఇచ్చామని, అదే విధంగా కొత్త పథకాలు అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం మొదలెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. జనవరి 26 న బ్యాంకులకు సెలవు రోజు అయినందున అర్థరాత్రి తర్వాత రైతు భరోసా కింద రైతు ఖాతాల్లో ప్రతి ఎకరాకు 6 వేల చొప్పున డబ్బు జమవుతుందని చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు.ప్రజా పాలన అంటే అధికార యంత్రాంగం ప్రజల దగ్గరకు వచ్చి ప్రజల చేత, ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల చేత విజ్ఞప్తులు తీసుకొని పరిష్కరించాలి. అందుకే అధికారులను గ్రామాలకు పంపించాం. ఈరోజు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పేదల ఇండ్లకు ఉచిత కరెంట్, వ్యవసాయనికి ఉచిత కరెంట్, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, రైతు రుణమాఫీ, ఏ కార్యక్రమమైనా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి అడుగుతున్నారు.అధికారులు వచ్చిందే మీ సమస్యలు తెలుసుకోవడానికి. కానీ కొందరు కావాలని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులకు పూర్తి వివరాలు ఇవ్వండి. వాటన్నింటినీ క్రోడీకరించి సంక్షేమ పథకాలు అమలు చేసే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది.

మార్చి 31 లోపు తెలంగాణలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ప్రతి సెగ్మెంట్ లో 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. ఇందుకు ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది.

రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్, పేదవాడి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు సరిపోవు. పేదవారిని ఇంకా ఆదుకోవాలన్న ఆలోచనతోనే కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాం. ఏటా 20 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా కింద ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. భూమి లేని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీనవర్గాలను ఆదుకోవడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం కింద ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. ఈ పథకం కింద దాదాపు 10 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. గత పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదు. అధికారులెవరూ గ్రామాల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. ప్రజా పాలనలో అధికారులను గ్రామాలకు పంపించి గ్రామసభలు పెట్టి వివరాలు సేకరించమన్నాం. ప్రతి ఆరు నెలలకు క్రమం తప్పకుండా అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం.

కొత్త సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి..)

జ్యోతి లాంటి పేర్లు పథకాలకు ఎందుకు పెట్టారు.వీళ్లేమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేసారా అని ప్రశ్నించారు,తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క రూపాయన్న కేంద్రం నుంచి అదనంగా తెచ్చారా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు ,భారతీయులు ఇంధిరమ్మ ను ఇంకొక్క మాట అన్న ఊరుకోమని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు ,

**కేటీఆర్ కు మంత్రి కౌంటర్**

దరఖాస్తు లు తీసుకుంటుంటె. పథకాలకు దరఖాస్తులు ఎందుకు అన్నారు.కేటీఆర్ ఏ ఊరికి పోదమో నువ్వే డిసైడ్ కా.ఒక్క లబ్ధిదారుడికైనా అన్యాయం జరిగితే అప్పుడు అడుగు అని పొన్నం సవాల్ విసిరారు,

**అసహనం కు కేటీఆర్ పరాకాష్ట.**

బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామన్నారు,కేటీఆర్ కు కాంగ్రెస్ సంక్షేమం జీర్ణం కావడం లేదు.అందుకే ఈనో ప్యాకెట్లు పంపిస్తామన్నారు,ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గా రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన సీఎం

ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర ప్రజలకు తెలిపారు,ఈ ప్రభుత్వం మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన లో మీ ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారు, సమాజం లో మంచి భవిష్యత్ పునాది విద్యా వ్యవస్థ నే అని మంత్రి ప్రభాకర్ అన్నారు,ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించిందని తెలిపారు,ఉపాధ్యాయ వర్గాలలో అసహనాన్ని తగ్గించడానికి వారికి ప్రమోషన్లు,బదిలీలు కల్పించింది. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టింది.హాస్టల్ లలో మెస్ చార్జీలు పెంచింది.. ఇన్ఫ్రా స్ట్రక్చర్కల్పించింది బేసిక్ విద్యా వ్యవస్థ ను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాజీ విద్యార్థి నాయకుడిగా తను ధన్యవాదాలను తెలిపారు,10 సంవత్సరాలుగా యూనివర్సిటీ లకు వైస్ ఛాన్సలర్ లను నియమించుకోలేని పరిస్థితి నుండి నేడు అన్ని యూనివర్సిటీ లకు వైస్ ఛాన్సలర్ లను నియమించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,భవిష్యత్ లో తెలంగాణ విద్యా వ్యవస్థ తో దేశం పోటీపడాలని మంత్రి ప్రభాకర్ కోరారు,

## పద్మ అవార్డులల్లో తెలంగాణ కు అన్యాయం జరిగింది

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 26:** మంద కృష్ణ మాదిగ కు పద్మ పురస్కారం దక్కడం సంతోషమే అయినా మొత్తంగా పద్మ అవార్డుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందనిరాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు, అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం కు అన్యాయం జరిగిందని ఈ అంశంపై నిరసన తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి లేఖ రాస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కు న్యాయం జరుగగా తెలంగాణ రాష్ట్రం కు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రం కు కేంద్రం ద్వారా రావాల్సిన నిధులు, ఇతర అభివృద్ధి పథకాలు ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు, ప్రధాన మంత్రి మోదీ కి తెలంగాణ రాష్ట్రం కు జరుగుతున్న అన్యాయాన్ని గురించి లేఖ ద్వారా తెలియజేయాలని సీఎం తెలిపారు,

# ఏకపక్షంగా కూల్చివేతలు మంచివికావు

## - దానం నాగేందర్


హైదరాబాద్,జనవరి26( వెలుతురు):



హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షెడ్లను కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి స్పందించారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడిన దానం.. పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారని ఫైరయ్యారు. నిజంగా రోడ్లకు ఇబ్బంది ఉన్న చోట్ల కూల్చివేతలు చేపడితే ఎటువంటి నష్టం లేదని అన్నారు. కానీ అధికారులు అడ్డగోలుగా కూల్చివేతలు చేపడుతున్నారన్నారు. ఈ కూల్చివేతల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చిరు వ్యాపారులు పొట్టకూటి కోసం షెడ్లు ఏర్పాటు చేసకుంటే వాటిని కూల్చేయటం దుర్మార్గం అన్నారు. వాటిని కూల్చేస్తే వారికి బతుకుదెరువు ఏంటని ప్రశ్నించారు. రేవంత్ సీఎం అయిన తొలినాళ్లలో ఐటీసీ కోహినూర్ వద్ద కుమారి ఆంటీకి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెప్పారు. సీఎం రేవంత్ జోక్యం చేసుకొని ఆమె జోలికి వెళ్లొద్దని చెప్పినట్లు గుర్తు చేశారు. కుమారి ఆంటీ లాగే ఇతర వ్యాపారుల జోలికి వెళ్లొద్దని దానం కోరారు. ఒకవేళ పాలసీ కింద కూల్చివేతలు చేపడితే.. ముందు పాతబస్తీలో కూల్చివేతలు చేపట్టాలన్నారు. అలా చేస్తే.. తాను కూడా సహకరిస్తానని అన్నారు. కూల్చివేతలు చేపడితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. కూల్చివేతల కారణంగా తమకు నిద్రకూడా పట్టడం లేదని దానం వ్యాఖ్యనించారు.

# పేద బిడ్డలకు ఎందుకు లాప్‌ట్యాప్స్ పంపిణీ చేయడం లేదు

## - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్,జనవరి26 ( వెలుతురు):

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాది గౌలిదొడ్డి(బాయ్స్) గురుకులంలో చదువుతూ ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు ల్యాప్‌టాప్స్ అందించేవారని ఇప్పుడు ఎందుకు అందించడం లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కానీ ఈ ఏడాది మాత్రం ఇప్పటి వరకు విద్యార్థులకు ల్యాప్‌టాప్స్ అందలేదన్నారు. గొప్ప చదువులు చదవాలనుకునే గురుకుల విద్యార్థులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గురుకులాల్లో లాప్‌ట్యాప్స్ అందలేదని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మెసేజ్ పెట్టడంతో ఈ మేసేజ్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. మీరు హైదరాబాద్ నుండి కరీంనగర్‌కు హెలికాప్టర్‌లో పోయిన ఖర్చుతో ఈ పేద బిడ్డలకు మంచి ల్యాప్‌టాప్స్ పంపిణీ చేయవచ్చు. రూ. 32 వేల ప్లేటు మీల్స్ గురించి నేను మాట్లాడను అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చురకలంటించారు.

# వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు

## - హరీశ్‌రావు

హైదరాబాద్,జనవరి26 వెలుతురు):



వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2 వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని, ఇంటిపన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అర్హులకే ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి..)



ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం దొరికినకాడికి అప్పులు చేస్తూ తెలంగాణ ప్రజలను ఆనాటి ప్రభుత్వం మభ్యపెట్టిందన్నారు. రైతన్నల కష్టాలు, యువత బాధలు తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సెక్టార్ లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా, అనేక కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పేదవాడికి గడిచిన పది సంవత్సరాలలో అద్భుతాలు కాగితాల మీద, టీవీల మీద మాత్రమే చూపించి మాయమాటలతో రెండు సార్లు అధికారంలోనికి వచ్చిందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూమికే ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎకరానికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో ఇచ్చేందుకు రైతు భరోసా పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎక్కడ ఎటువంటి మీటింగ్ పెట్టినా భూములు ఉన్న రైతులకే రైతు భరోసా ఇస్తున్నారని, భూమి లేని నిరుపేద కూలీలమైన మా కుటుంబాల పరిస్థితి ఏంటి అని చాలామంది భూమిలేని నిరుపేద కుటుంబాలు అన్ని వేదికల మీద అడిగిన మాట వాస్తవం అన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డ మరో ఇంటికి కోడలుగా వెళితే ఆ ఆడబిడ్డ ఉన్న ఇంటి యొక్క కార్డులో ఆ పేరు తొలగించి కోడలుగా వెళ్లిన ఇంట్లో ఆడబిడ్డ పేరు కలపడం జరుగుతుందన్నారు.గడచిన పది సంవత్సరాలలో అర్హులైన పేదవాళ్ళకి ఇచ్చే తెల్ల రేషన్ కార్డులను విస్మరించిన గత ప్రభుత్వం..ఈనాడు రాష్ట్రానికి ఎంత భారమైన ప్రతి పేద వాళ్ళకి రేషన్ కార్డు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుదారులకు రాబోయే రోజుల్లో సన్నబియ్యాన్ని కూడా ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా 2014 - 2025 వరకు గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వాళ్ళందరికీ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాలుగు లక్షల యాభై వేల ఇండ్లు మొదట విడతగా ఈరోజు ఇచ్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాగరాజు అడిగినట్లు దళిత, గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి, క్యాబినెట్ కూడా ఒక నిర్ణయం తీసుకుందన్నారు. ఆ నియోజకవర్గాల్లో తప్పకుండా అదనంగా ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండడంతో పేదలలో సంతోషం నెలకొందన్నారు. ఈ పెంబర్తి గ్రామంలో మన ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇక్కడ మొదలు పెట్టుకుంటున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 600 మండలాల్లోని 600 గ్రామాలలో ఈ నాలుగు కార్యక్రమాల్ని ఈరోజు ప్రారంభోత్సవం చేసుకున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా గ్రామాల్లోకి వచ్చి గ్రామసభలు పెట్టేది కాదు అని, ఆ పార్టీ నాయకులు నాలుగు గోడల మధ్య కూర్చొనివాళ్లఅనుయాయులకు ప్రభుత్వ పథకాలు ఇచ్చేవాళ్ళు అని అన్నారు. మంచి మనసున్న ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల మనసు ఎరిగి పరిపాలించాలని తెలిసిన ప్రభుత్వం కాబట్టి గడిచిన ఐదు రోజుల్లో గ్రామ సభలను నిర్వహించుకున్నామని తెలిపారు. గ్రామసభలలో ఆడబిడ్డలు, అన్నదమ్ములు అప్లికేషన్లు ఇచ్చారని పేర్కొన్నారు. వచ్చిన అప్లికేషన్లను క్రోడీకరించడానికి చాలా సమయం పడుతున్న కారణంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మొదలుపెట్టలేకపోయామని అన్నారు. పెంబర్తి గ్రామంలో ఏవిధంగానైతే కార్యక్రమాన్ని మొదలు పెట్టుకున్నామో ఇదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నాలుగు కార్యక్రమాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వటానికి సిద్ధంగా ఉందన్నారు. జాబితాలో ప్రభుత్వ పథకాలు రాలేదు అని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు అని, ఎప్పుడు అప్లై చేసుకుంటే అప్పుడు తప్పకుండా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయాన్నారు. ప్రభుత్వకార్యక్రమాలు అర్హుల గుమ్మానికి పంపించే బాధ్యత మన ఇందిరమ్మ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్తున్నారని, అధికారం లో ఉన్నప్పుడు పేదలకు పథకాలను ఇవ్వకపోగా తాము పథకాలు ఇచ్చేటప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి లేకనే పథకాలను అందించలేదని అన్నారు. నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు ఇందిరమ్మ ప్రభుత్వానికే సాధ్యమని తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. ప్రతిపక్షాలకు మంచిని మంచి అనే సంస్కృతి లేకపోయినా పర్వాలేదు కాని అర్హులకు అందించే పథకాల పట్ల దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఇక ప్రభుత్వ పథకాల కోసం ఎవరు కూడా ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు అని, నిష్పక్షపాతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఏ రాజకీయ పార్టీ, ఏ మతం, ఏ కులమైనా పరవాలేదు పేదవాళ్లయి ఉంటే చాలు ఎవరికీ రూపాయి ఇవ్వకుండా విస్పక్షపాతంగా ఈ కార్యక్రమాలు మీ ఇంటికి పంపించే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వానిదని అన్నారు. ఏ కారణం చేత అయినా ఏ ఒక్కరికైనా ఆర్హులుకాని వాళ్ళకి ప్రభుత్వ పథకాలను ఇచ్చినట్లయితే వాటిని మధ్యలోనే తొలగిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదోళ్ల ప్రభుత్వం అని, పేదోళ్ల కష్టాలు తెలిసిన ప్రభుత్వం అన్నారు. పేదోళ్ల బాగోగుల కోసం నిరంతరం తపించే ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు ప్రభుత్వ పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత పదేళ్లలో పాలకులు అర్హులను, నిరుపేదలను మర్చిపోయారని, రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేదన్నారు.

ప్రభుత్వం రైతులకు, భూమిలేని నిరుపేదలకు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వచ్చి అమలు చేస్తుందన్నారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ పథకాలు ఇవ్వకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను అమలు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# నీచ రాజకీయాలు చేస్తే ప్రజలు రాళ్లతో కొడతారు

(మొదటి పేజీ తరువాయి..)

మీరు తమ పార్టీ నేతల పేర్లు మార్చి మీ పార్టీ నేతల పేర్లు పెట్టుకోవచ్చు కానీ.. మేం పెట్టుకుంటే తప్పా..? అని ప్రశ్నించారు. కేంద్రంలో మీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసింది ఏమీ లేదని, పేర్లు మార్చడం, కాంగ్రెస్ ఆనవాళ్లు తూచి వేయడానికి ప్రయత్నించడం తప్పా మరేమి లేదన్నారు. పథకాల పేర్లు మార్చి, కాంగ్రెస్ పార్టీ ఆనవాళ్లు తుడ్చేసినా.. పోయేది ఏమీ లేదని, దేశంలో ప్రతి ఒక్కరు గుండెలో కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ చేసిన మంచి ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. మరోసారి బిజెపి అధ్యక్షుడిగా కావడానికి పార్టీ పెద్దల దృష్టిలో పడడానికి ఇలాంటి చిల్లర ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. బిజెపి అధ్యక్ష రేసులో ఈటెల రాజేందర్ ఉన్నారని తెలుసుకొని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి గల్లీ లీడర్ కూడా మాట్లాడని మాటలు మాట్లాడడం, ఇలాంటి వ్యక్తిని మంత్రి స్థానంలో కూర్చోబెట్టడం బిజెపి పెద్దలకే చెల్లిందన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబట్టాల్సింది పోయి.. అది చేతకాక చౌకబారు. రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే ఇది ప్రజా ప్రభుత్వమని, అందరికీ తగిన గౌరవం ఇస్తామని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చిన ఎదురెళ్లి స్వాగతం పలికారని, అలాగే కేంద్ర మంత్రులు, గవర్నర్లు, రాష్ట్రపతి వచ్చినా కూడా ప్రోటోకాల్ విషయం తప్పకుండా పాటిస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తప్పులు పాలు చేసిన అన్నిటిని భరిస్తూ... పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తూనే మరోపక్క రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజాపాలనకు మెచ్చి ప్రజలు ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని, ఇది చూసి ఓర్వలేని బండి సంజయ్ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సంజయ్ ఇప్పటికైనా నీ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలు రాళ్లు విసరడం ఖాయమని హెచ్చరించారు. తంబాకు మారిన అని చెప్పినా తాంబకు వాసనలు ఇంకా మీకు పోనట్టు ఉందని, తంబాకు నమిలిన నాలుకను బయటకు లాగి కోస్తామని హెచ్చరించారు.

## ఫేక్ న్యూస్ పై రెస్పాండ్ కావద్దు..

# జనసేనాని కీలక సందేశం



పాలనపై, అవినీతిపై, సంఘ విద్రోహ చర్యలపై, చట్టసభల్లో వారు చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతిభద్రత వైఫల్యాలపై రాష్ట్ర ప్రజలు విసుగుచెంది మనకు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నాం.

ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలో రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మారుమూల గ్రామాల్లో సైతం రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పన జరుగుతోంది.

5 కోట్ల మంది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు పాతికేళ్ల భవిష్యత్తును అందించాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర సాధించి.. వికసిత్ భారత్ సాధనలో 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ఆశయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. కూటమిలోని మూడు పార్టీల శ్రేణులు చాలా బాధ్యతగా వ్యవహరించాలి. అనవసర వివాదాలు, విభేదాల జోలికి వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై వ్యక్తిగత అభిప్రాయాలనం పంచుకోవద్దు లేదా కూటమి అంతర్గత విషయాలను బహిరంగంగా చర్చించవద్దు.

నేనెప్పుడూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు, ఇకపై అలాంటి రాజకీయాలు చేయను. నాకు తెలిసినది కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడం, నేను పుట్టిన భూమిని అభివృద్ధి చేయడం మాత్రమే.

ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని మనస్ఫూర్తిగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున.. పార్టీ భవిష్యత్తు లక్ష్యాలపై సమగ్రంగా చర్చిద్దాం' అని పవన్ కల్యాణ్ తన లేఖలో పేర్కొన్నారు.

# కెన్నడీ హత్యలో నిజాలు బయటకు వచ్చేనా?

- దర్యాప్తు చేసిన కనుగొనలేని తపాత్రయంలో ట్రంప్
- అధ్యక్షుడి ఆదేశాలతో కదలనున్న ఫైలు



వాషింగ్టన్,జనవరి26( వెలుతురు):

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వుల పై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ , మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.జాన్ ఎఫ్.కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. 'ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా' అని అధ్యక్షుడు వెల్లడించారు. జాన్ ఎఫ్. కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి 60 ఏళ్లు అవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్‌హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు. 1961లో అమెరికాకు 35వ అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ బాధ్యతలు చేపట్టారు. 43 ఏళ్లకే ఆ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా అరుదైన ఘనత సాధించారు. 1963 నవంబరు 22న టెక్సాస్ పర్యటనకు వెళ్లగా ఆయనపై దాడి జరిగింది. కాన్వాయ్‌లో ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనుక నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కేసులో తొలుత లీ హార్వే అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో మరణించాడు. నాటి నుంచి కెన్నడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.అమెరికా అటార్నీ జనరల్, సెనెటర్‌గా పనిచేసిన రాబర్ట్ ఎఫ్. కెన్నడీ 1968లో హత్యకు గురయ్యారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీలు జరుగుతున్న సమయంలో ఇది చోటుచేసుకుంది. లాస్ ఎంజెలెస్‌లోని అంబాసిడర్ హోటల్‌లో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించి బయటకు వస్తుండగా.. రాబర్ట్‌పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. నిందితుడిని పాలస్తీనాకు చెందిన సిర్హాన్‌గా గుర్తించారు. హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా 1968లోనే ఓ ర్యాలీలో మాట్లాడుతూ హత్యకు గురయ్యారు.

# ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్

- మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి
- భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం

ప్రయాగ్‌రాజ్,జనవరి26( వెలుతురు):

144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా



మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి.. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహ కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్ధవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.

# పాత రికార్డులన్నీ బ్రేక్

- ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా
- రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులు
- కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు




హైదరాబాద్,జనవరి26( వెలుతురు):

గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10 వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అటు, రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్? వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్‌డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యు యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

- ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు
- త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు

హైదరాబాద్,జనవరి26( వెలుతురు):

తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు.




గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశాశహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మ్మెత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.

# కాంగ్రెస్‌లో ముసలం

- పటాన్‌చెరులో రోడ్డున పడ్డ కాంగ్రెస్ నాయకులు
- చిచ్చురేపిన మహిపాల్ కామెంట్స్

హైదరాబాద్,జనవరి26( వెలుతురు):

తెలంగాణ కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. పటాన్ చెరు కాంగ్రెస్ నేతలు రోడ్డున పడి కొట్టుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఓ వర్గం రోడ్డు ఎక్కి సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు అందుకుంది. పాత కొత్త కాంగ్రెస్ నేతల మధ్య పొసగడం లేదని అధినాయకత్వం కలుగుజేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కామెంట్స్ కాంగ్రెస్ చిచ్చు పెట్టాయి. ఎప్పటి నుంచో కాంగ్రెస్‌లో ఉన్న నేతలకు వ్యతిరేకంగా విమర్శలు చేయడం ప్రస్తుతం వివాదానికి కారణమైంది. ఆయన కామెంట్స్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు ధర్నాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చి తమపై పెత్తనం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారినప్పటి నుంచి పాత కాంగ్రెస్ నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి అదే స్థాయిలో ఎమ్మెల్యే వర్గం నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యేగా తన పనులకు అడ్డంకిగా మారుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వివాదం మరింత ముదిరింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన పటాన్ చెరు



నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌కి అసలు పడటం లేదు. బీఆర్ఎస్‌లో తిరుగాబుట జెండా ఎగరేసి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారినప్పటి నుంచి మహిపాల్ రెడ్డి పెత్తనం ఎక్కువైపోయిందని శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు దుమ్మెత్తి పోస్తున్నారు. వీళ్లకు తోడు నీలం మధు కూడా వంతపాడుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు వేధించారని ఇప్పుడు అదే పంథా సాగిస్తున్నారని మండిపడుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చెప్పుకొని మహిపాల్ రెడ్డి ఆఫీస్‌లో సీఎం ఫొటో లేదని ఇంకా కేసీఆర్ ఫొటో ఉందని ఆరోపించారు కాట శ్రీనివాస్ వర్గీయులు. ఆయన కార్యాలయంలోకి వెళ్లి కేసీఆర్ ఫొటో తీసేసి రేవంత్ ఫొటో పెట్టారు. ఈ టైంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మరికొందరు ఫర్నీచర్‌ను కూడా రోడ్డుపైకి తీసుకొచ్చి ధ్వంసం చేశారు. పటాన్ చెరు కాంగ్రెస్‌లో జరుగుతున్న రగడపై అధినాయకత్వం జోక్యం చేసుకోవాలని శ్రీనివాస్, నీలం మధు వర్గీయులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు ఎక్కిన ఈ ఇద్దరి నేతల అనుచరులు సేవ్ కాంగ్రెస్ – సేవ్ పటాన్ చెరు అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ కాంగ్రెస్ నేతల ధర్నాతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని అక్కడి వారందర్ని తరలించారు. ముందస్తుగా అక్కడ భారీగా సిబ్బందిని మోహరించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com